RNI TELTEL 2024/90138

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

ROOTS DENTAL CARE
We Care - You Smile
JUBILEE HILLS | HABSIGUDA | TELLAPUR
+9196 40 25 25 25

| హైదరాబాద్ । మేడ్చల్ । రంగారెడ్డి । మహబూబ్‌నగర్ । కరీంనగర్ । అదిలాబాద్ । మెదక్ । వరంగల్ । ఖమ్మం । నిజామాబాద్ । నల్లగొండ । భద్రాద్రి కొత్తగూడెం | ప్రధాన సంపాదకులు : కురిమిళ్ల చంద్రశేఖర్ గౌడ్ | బుధవారం 27 - మే - 2026 | సంపుటి : 05 | సంచిక : 0 68 | పేజీలు : 8 | వెల - 5 / |
|---|---|---|---|---|---|---|
| CIRCULATED IN HYDERABAD \| MEDCHAL MALKAJGIRI \| RANGAREDDY \|KHAMMAM \| KARIMNAGAR \| MAHABOOBNAGAR \| YADADRI BHUVANAGIRI \| NALGONDA \| NIZAMABAD \| WARANGAL \| MAHABUBABAD \| MEDAK \| ADILABAD \| RANGAREDDY | CHIEF EDITOR: KURIMILLA CHANDRA SHEKAR GOUD | Wednesday 27- 05 - 2026 | VALLUM - 05 | ISSUE 0 68 | PAGES - 8 | RS 5 / |

# పంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన రేవంత్ సర్కారు

- రాష్ట్రంలోని 50 వేల మంది పంచాయతీ సిబ్బందికి ఒకటో తారీఖునే జీతాలు
- జీతాల కోసం ప్రతినెలా రూ. 50 కోట్ల ప్రత్యేక నిధుల విడుదల
- గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పిస్తూ కీలక నిర్ణయం
- పోస్టల్ విధానం రద్దు.. ఇకపై పెన్షన్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ
- అర్హులైన వారికి కొత్త పెన్షన్ల మంజూరుకు మొదటి ప్రాధాన్యత



# తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత... రేవంత్ సర్కారుపై ఫిర్యాదు

భూసేకరణ బాధితుల సమస్యలపై గవర్నర్‌ను కలిసిన కవిత

ఖమ్మం, పరిగి, ఆర్ఆర్ఆర్ బాధితుల సమస్యలను వివరించిన కవిత

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు

బాధితులకు న్యాయం జరగకపోతే మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరిక



## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ మోసం.

తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్న రాంచందర్ రావు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని మండిపాటు

కాంగ్రెస్ ప్రభుత్వానికి మజ్లిస్ పార్టీయే ముఖ్యమని వ్యాఖ్య



## ప్రధాని మోదీకి తమిళనాడు సీఎం విజయ్ లేఖ..

కావేరీ నదిపై కొత్త వివాదం

కర్ణాటక డ్యామ్ ప్రతిపాదనకు తమిళనాడు వ్యతిరేకత

మేకేదాటు ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్

త్వరలోనే ఢిల్లీ వెళ్లనున్న సీఎం విజయ్

దిగువ రాష్ట్రాల అనుమతి తప్పనిసరని వ్యాఖ్య



కావేరీ నది నీటి పంపకాల వివాదం మళ్లీ రాజుకుంది. కర్ణాటక కొత్త డ్యామ్ పనులకు సిద్ధమవడంతో తమిళనాడు

## కొనసాగుతున్న అన్నాడీఎంకే కష్టాలు...

ఏఐఏడీఎంకేకు షాక్ ఇస్తూ అంబసముద్రం ఎమ్మెల్యే ఈసక్కి సుబ్బయ్య రాజీనామా

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీని వీడిన నాలుగో ఎమ్మెల్యే ఈయనే

ఆయన అధికార టీవీకే పార్టీలో చేరతారని జోరుగా ప్రచారం



# కర్ణాటక పీఠంపై ఉత్కంఠ..

## డీకే శివకుమార్ వైపు ప్రియాంక మొగ్గు?

ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం అత్యవసరంగా సమావేశం

సిద్ధరామయ్య వయస్సు, పాలనపై చర్చ జరిగినట్లు సమాచారం

72 గంటల్లో తుది నిర్ణయం వచ్చే అవకాశం

వొక్కలిగ సామాజిక వర్గం డీకేకు కలిసొచ్చే ఛాన్స్



కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు మళ్లీ జోరందుకున్నాయి. ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య స్థానంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఢిల్లీలో కీలక నేతల మధ్య సుదీర్ఘ చర్చలు నడుస్తున్నట్లు తెలుస్తోంది.

**ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల హడావుడి** కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు ఢిల్లీ చేరుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ వీరితో విడివిడిగా సమావేశమైనట్లు సమాచారం. 2028 ఎన్నికల లోపు ఇద్దరు నేతల మధ్య విభేదాలు పార్టీని

## ప్రధాని మోదీతో కేరళ నూతన సీఎం సతీశన్ తొలి భేటీ



రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సాయం కోరుతూ వినతిపత్రం

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇదే తొలి సమావేశం

కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అమిత్ షాతోనూ భేటీకి ప్రణాళిక

కేంద్రంతో సత్సంబంధాల దిశగా యూడీఎఫ్ సర్కార్ తొలి అడుగు

కేరళ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వి.డి. సతీశన్ నేడు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పుకునే దిశగా ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.ప్రధాని కార్యాలయంలో సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరుతూ సీఎం సతీశన్.. ప్రధానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

# ప్రధాని మోదీకి తమిళనాడు సీఎం విజయ్ లేఖ..

అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టును ఆపాలని కోరుతూ ప్రధానమంత్రికి తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అత్యవసర లేఖ రాశారు. మేకెదాటు దగ్గర కర్ణాటక ప్రభుత్వం డ్యామ్ నిర్మించాలని చూస్తోంది. ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని సీఎం విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. కర్ణాటక అక్కడ భూమి పూజకు ఏర్పాట్లు చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. కావేరీ నీటి వివాద ట్రైబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను కర్ణాటక ఉల్లంఘిస్తోందని విజయ్ ఆరోపించారు. ఈ ఆదేశాలను గతంలో సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని తెలిపారు. ఎగువన ఉన్న రాష్ట్రాలు దిగువ రాష్ట్రాల అనుమతి లేకుండా కొత్తగా ఎలాంటి జలాశయాలు నిర్మించొద్దని పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అంగీకారం కర్ణాటకకు తప్పనిసరని వివరించారు.ట్రైబ్యునల్ అనుమతించిన ప్రాజెక్టుల జాబితాలో మేకెదాటు లేదని సీఎం విజయ్ పేర్కొన్నారు. కావేరీ బేసిన్‌లో ఇప్పటికే నీటి కొరత ఉందని లేఖలో రాశారు. ఉన్న నీటిని ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు కేటాయించారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా భారీ జలాశయం నిర్మించడం సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించడమే అవుతుందని హెచ్చరించారు. కాగా, త్వరలోనే విజయ్ ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసే అవకాశం ఉంది.

## కొనసాగుతున్న అన్నాడీఎంకే కష్టాలు...

తమిళనాడులో అన్నాడీఎంకేలో అంతర్గత సంక్షోభం మరింత ముదురుతోంది. పార్టీలో నెలకొన్న విభేదాలతో ఎమ్మెల్యేల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా మంగళవారం నాడు మాజీ మంత్రి, అంబసముద్రం ఎమ్మెల్యే ఈసక్కి సుబ్బయ్య తన పదవికి రాజీనామా చేశారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీ నుంచి తప్పుకున్న నాలుగో ఎమ్మెల్యే కావడం గమనార్హం. సుబ్బయ్య త్వరలోనే అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతోంది.స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌ను కలిసి సుబ్బయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. తొలుత ఆయన టైప్ చేసిన లేఖను ఇవ్వగా స్పీకర్ నిరాకరించారు. స్వదస్తూరితో రాసిన లేఖను ఇవ్వాలని సూచించారు. దీంతో సుబ్బయ్య వెంటనే చేతితో రాసి రాజీనామా లేఖను అందించగా, దానిని స్పీకర్ ఆమోదించారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏఐఏడీఎంకేలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. పార్టీ ప్రధాన కార్యదర్శి పళనిస్వామి (ఈపీఎస్), సీనియర్ నేత సీవీ షణ్ముగం వర్గాలుగా నేతలు విడిపోయారు. అసెంబ్లీలో జరిగిన విశ్వాస పరీక్ష సమయంలో షణ్ముగం వర్గం టీవీకే ప్రభుత్వానికి మద్దతు పలకగా, ఈపీఎస్ వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ఘటనతో పార్టీలో సంక్షోభం మొదలైంది. సుబ్బయ్య రాజీనామాకు ఒకరోజు ముందే ముగ్గురు ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. ధరపురం ఎమ్మెల్యే సత్యభామ, పెరుందురై ఎమ్మెల్యే జయకుమార్, మధురాంతకం ఎమ్మెల్యే మరగతం కుమారవేల్ తమ పదవులకు రాజీనామా చేసి, టీవీకే సీనియర్ నేత ఆధవ్ అర్జున సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈసక్కి సుబ్బయ్యకు రాజకీయంగా మంచి పట్టుంది. ఆయన 2011, 2021 ఎన్నికల్లోనూ గెలిచారు. గతంలో జయలలిత కేబినెట్‌లో మంత్రిగా కూడా పనిచేశారు. ఇంతటి సీనియర్ నేత పార్టీని వీడటంతో, మరికొందరు ఎమ్మెల్యేలు కూడా ఇదే బాట పట్టవచ్చనే ఊహాగానాలు తమిళ రాజకీయాల్లో జోరందుకున్నాయి.

# ప్రధాని మోదీతో కేరళ నూతన సీఎం సతీశన్ తొలి భేటీ

ఎ. జయతిలక్ కూడా పాల్గొన్నారు. దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉన్న పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్‌ను ఓడించి యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఈ భేటీ జరగడం రాజకీయంగా ఆసక్తి రేపింది.మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక సహాయం, పెండింగ్‌లో ఉన్న రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. అయితే, భేటీ అనంతరం బయటకు వచ్చిన సతీశన్.. చర్చల వివరాలను వెల్లడించలేదు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన ఆయన, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో కూడా సమావేశం కానున్నారు.

## కోకాపేట్ కొత్తచెరువులో హైడ్రా యాక్షన్.. గోల్డ్ ఫిష్ విల్లాస్ ప్రహరీ గోడ కూల్చివేత!

**కొత్తచెరువును గోల్డ్ ఫిష్ విల్లాస్ ఆక్రమించినట్టు గుర్తింపు**

**భారీ యంత్రాలతో విల్లాస్ ప్రహరీ గోడ కూల్చివేత**

**చెరువు చుట్టూ శాశ్వత ఫెన్సింగ్ నిర్మిస్తున్న అధికారులు**



హైదరాబాద్ నార్సింగి పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని కోకాపేట్ కొత్తచెరువు పునరుద్ధరణ పనులు ప్రస్తుతం శరవేగంగా కొనసాగు తున్నాయి. ఇందులో భాగంగా చెరువుల పరిరక్షణే లక్ష్యంగా అక్రమ కట్టడాలపై విరుచుకుపడుతున్న హైడ్రా అధికారులు మరోసారి గట్టి చర్యలు చేపట్టారు. కొత్తచెరువు పరిధిని (ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్) ఆక్రమించి నిర్మించినట్లు గుర్తించిన ప్రముఖ "గోల్డ్ ఫిష్ విల్లాస్"కు చెందిన ప్రహరీ గోడను హైడ్రా సిబ్బంది భారీ యంత్రాలతో కూల్చివేశారు. ఈ కూల్చివేత సమయంలో హైడ్రా సిబ్బందితో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా సంఘటనా స్థలంలోనే ఉండి పనులను పర్యవేక్షించారు. స్వాధీనం చేసుకున్న చెరువు భూభాగం భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లకుండా ఉండేందుకు అధికారులు తక్షణ రక్షణ చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా చెరువు చుట్టూ శాశ్వత ప్రాతిపదికన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను అధికారులు అక్కడికక్కడే మొదలుపెట్టారు. రాష్ట్రంలో చెరువుల పరిరక్షణ, సహజ నీటి వనరుల సంరక్షణ, భూ ఆక్రమణల నివారణే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు స్పష్టం చేశారు.

# పంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన రేవంత్ సర్కారు

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు సమయానికి జీతాలు అందినట్లే, క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బందికీ వేతనాలు అందాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల చెల్లింపులో జాప్యం జరగకుండా, ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.50 కోట్లను ప్రత్యేకంగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కేవలం పంచాయతీ సిబ్బందికే కాకుండా, ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ నెల మొదటి రోజే జీతాలు అందేలా చూడాలని తేల్చిచెప్పారు. సిబ్బంది జీతాల చెల్లింపులో ఒక్కరోజు ఆలస్యమైనా సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో జమ చేయాలన్న నిబంధనను రద్దు చేయాలని ఆదేశించారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 70(3)కి సవరణలు చేసి, పంచాయతీల సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీకి బదులుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛను పునరుద్ధరించడానికి దోహదపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పెన్షన్ల పంపిణీ విధానంలోనూ మార్పులు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పెన్షన్లను ఇకపై నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చెప్పారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అనర్హులను ఏరివేయడం సులభమవుతుందని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, సామాజిక–ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ) డేటాను ఉపయోగించి పెన్షన్ల క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత... రేవంత్ సర్కారుపై ఫిర్యాదు

రాష్ట్ర ప్రభుత్వ భూసేకరణ కారణంగా నిరాశ్రయులైన బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కె. కవిత గవర్నర్‌ను కోరారు. మంగళవారం ఆమె ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్, పలువురు బాధితులతో కలిసి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్‌భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు.ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్లు కూల్చివేతకు గురైన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, పరిగి మండలం కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ కోసం జారీ చేసిన భూసేకరణ నోటీసును రద్దు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు. అలాగే, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్పు, ఇతర భూసేకరణ సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.గవర్నర్‌తో భేటీ అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళల ఇళ్లను కూల్చివేస్తున్నారని, రేవంత్ రెడ్డి ఒక నిర్దయుడైన ముఖ్యమంత్రి అని, కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన పాలన అందిస్తోందని ఆమె విమర్శించారు. వంద రూపాయల చీరలు పంచి బాధితులను లక్షాధికారులను చేశానని సీఎం అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. తమ పోరాటాల ఫలితంగా వెలుగుమట్ల బాధితులకు అదే స్థలంలో భూమి కేటాయించడానికి ప్రభుత్వం అంగీకరించిందని, పరిగి, ఆర్ఆర్ఆర్ భూసేకరణ ప్రక్రియలను నిలిపివేసిందని కవిత తెలిపారు. ఇవి పాక్షిక విజయాలని, సంపూర్ణ న్యాయం కోసం కేంద్రం ప్రమేయం అవసరమని, అందుకే గవర్నర్‌ను కలిశామన్నారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారని, అన్ని అంశాలపై నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో మరోసారి ఉద్యమబాట పడతామని ఆమె హెచ్చరించారు.

## కర్ణాటక పీఠంపై ఉత్కంఠ..

దెబ్బతీయకుండా చూడాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు టాక్. డీకే శివకుమార్‌కు సీఎం పదవి ఇవ్వాలని ప్రియాంకా గాంధీ గట్టిగా పట్టుబడుతున్నట్లు కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాబోయే 72 గంటల్లో దీనిపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. ఊహాగానాలు సహజమేనని సిద్ధరామయ్య కొట్టిపారేయగా మంచి రోజులు వస్తాయని డీకే శివకుమార్ వ్యాఖ్యానించడం గమనార్హం.

**మార్పునకు కారణాలు**సిద్ధరామయ్య వయస్సు 2028 నాటికి 80 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రభుత్వ పాలనపై అసంతృప్తి, వ్యతిరేకత పెరుగుతోందని సర్వేలు చెబుతున్నట్లు టాక్ నడుస్తోంది. సిద్ధరామయ్యకు అహిందా (వెనుకబడిన, దళిత, మైనారిటీ) వర్గాల మద్దతు బలంగా ఉంది. అందుకే ఆయన్ను నొప్పించకుండా రాజ్యసభ సీటు ఇచ్చి కుమారుడికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

**డీకే శివకుమార్‌కు ఉన్న బలాలు** డీకే శివకుమార్‌కు వొక్కలిగ సామాజికవర్గంలో మంచి పట్టు ఉంది. ఆయన్ను సీఎం చేస్తే జేడీఎస్, బీజేపీ ఓటు బ్యాంకును దెబ్బతీయొచ్చని కాంగ్రెస్ అంచనా వేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన కేపీసీసీ అధ్యక్షుడిగా, డిప్యూటీ సీఎంగా రెండు కీలక పదవుల్లో ఉన్నారు. అయితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారే ప్రమాదం కూడా ఉందనే చర్చ నడుస్తోంది.

# 'సీఎం విజయ్' చరిత్రలో నిలిచిపోవాలంటే!



తమిళనాడు ముఖ్యమంత్రిగా మీరు సాధించిన అసాధారణ విజయానికి హృదయపూర్వక అభినందనలు. ప్రజలు మీ నాయకత్వంపై అపారమైన నమ్మకాన్ని ఉంచారు. వారి జీవితాలను మెరుగుపరచడానికి, సమ్మిళిత అభివృద్ధితో కూడిన పరిపాలనా నమూనాను నిర్మించడానికి మీ పదవీ కాలం ఒక చారిత్రాత్మక అవకాశం. నేను రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని, తెలంగాణ విద్యాకమిషన్ చైర్మన్‌గా ఇటీవలి వరకు పనిచేశాను. ప్రజా పరిపాలనలో విస్తృతంగా పనిచేసిన అనుభవంతో రాబోయే ఐదేళ్లలో మీ ప్రభుత్వ దిశానిర్దేశాన్ని రూపొందించడంలో ఉపయోగపడే కొన్ని సూచనలను మీతో పంచుకోవాలనుకుంటున్నాను. కొత్తగా ఎన్నికైన నాయకులు తరచుగా ఐఏఎస్ అధికారులపై ఎక్కువ ఆధారపడతారు. అయితే ఎందరో నిజాయితీ, సామాజిక నిబద్ధత, ధైర్యం ఉన్న అధికారులు ఉన్నట్టే, మరెందరో నిర్ణయాలు తీసుకోవడానికి భయపడుతూ యథాతథ స్థితిని కొనసాగించేవారు, లేదా మితిమీరిన బ్యూరోక్రాటిక్ ధోరణితో వ్యవహరించేవారు కూడా ఉన్నారు. అందువల్ల పోస్టింగ్‌లు, బదిలీలను అధికారుల సమర్థతలకు అనుగుణంగా కేటాయించాలి. రెవెన్యూ, జీఎస్టీ, విద్యుత్ వంటి శాఖలకు నిబంధనలు అమలు చేయగల అధికారులు అవసరమైతే, విద్య, వైద్యం, సాంఘిక సంక్షేమం, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖలకు మానవీయ కోణం, సంక్షేమ దృక్పథం ఉన్న అధికారులు కావాలి. మీ ప్రభుత్వం ఒకేసారి చాలా కార్యక్రమాలపై దృష్టి పెట్టడం కంటే, పరిమిత సంఖ్యలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చే అంశాలపై దృష్టి సారించాలి. కొన్ని ముఖ్యమైన సంస్కరణలను వచ్చే ఐదేళ్ళలో అమలు చేస్తే అవి తమిళనాడులో పరిపాలనా నాణ్యతను, ప్రజల జీవితాలను మార్చగలవు. 1. తమిళనాడులో పెద్ద సంఖ్యలో పాఠశాలలు ఉన్నప్పటికీ, వాటిలో ఎక్కువ పాఠశాలలు చాలా చిన్నవిగా, నాణ్యమైన విద్యను అందించడానికి తగిన వనరులు లేనివిగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతి బ్లాక్‌లో 68 పాఠశాలలను గుర్తించి, వాటిని ప్రముఖ ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడేలా తమిళనాడు పబ్లిక్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయవచ్చు. ప్రతి పాఠశాలలో కనీసం 5 ఎకరాల స్థలం, నాణ్యమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, క్రీడా సౌకర్యాలు, వంటశాలలు, డైనింగ్ హాళ్లు, డిజిటల్ లెర్నింగ్ టూల్స్, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం ఉండాలి. ఈ పాఠశాలలు నర్సరీ నుండి తొమ్మిది వరకు ఇంగ్లీష్ మాధ్యమంలో విద్యను అందించాలి. సుమారు 1,5002,000 మంది విద్యార్థులకు సేవలందించాలి. అదేవిధంగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక డిగ్రీ కళాశాలను మంచి ప్రమాణాలతో ఆధునీకరించాలి. విశ్వవిద్యాలయాలకు మెరుగైన విద్యా స్వయంప్రతిపత్తిని కల్పించాలి, ఆధునీకరించాలి. ఫ్యాకల్టీ ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి. 2. వైద్యానికి పెట్టే ఖర్చులు ఎన్నో కుటుంబాలను అప్పులపాలు చేసి పేదరికంలోకి నెట్టేస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అర్హులైన వైద్యులు, సిబ్బంది, ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రులతో సమానమైన ఆధునిక పరికరాలతో సూపర్‌స్పెషాలిటీ ప్రమాణాలతో మార్చవచ్చు. ఈ ఆసుపత్రులలో నిపుణులైన వైద్యులకు మార్కెట్‌లో ఉన్న జీతాలను ఇవ్వాలి. సమర్థవంతంగా అమలు చేస్తే ఇది జిల్లాల్లో ఆరోగ్య సంరక్షణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుంది.

3. రాష్ట్రం ఎదుర్కొంటున్న పెద్ద సవాళ్లలో ఒకటి నిరుద్యోగం. పెద్ద సంఖ్యలో చదువుకున్న యువతకు ఫార్మల్ డిగ్రీలు ఉన్నప్పటికీ ఉపాధికి అవసరమైన నైపుణ్యాలు లేవు. నిరుద్యోగ యువతను వారి అర్హతలు, నైపుణ్యాలతో కేంద్రీకృత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేయడానికి రాష్ట్రవ్యాప్త 'స్కిల్ బ్యాంక్'ను ఏర్పాటు చేయవచ్చు. యజమానులు ఈ వ్యవస్థ ద్వారా నేరుగా అభ్యర్థులను రిక్రూట్ చేసుకోవచ్చు. ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్, నర్సింగ్, అగ్రికల్చర్, ఫార్మా, నిర్మాణ రంగం, జనరల్ డిగ్రీ నేపథ్యాలు ఉన్న గ్రాడ్యుయేట్లు సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌తో సహా ఉపాధి నైపుణ్యాలపై నాలుగు నుండి ఆరు నెలల పాటు నిర్మాణాత్మక శిక్షణ ఇప్పించాలి. 4. నాణ్యమైన విత్తనాల కొరత, నిల్వ చేసే మౌలిక సదుపాయాలు సరిపోకపోవడం, బలహీనమైన మార్కెట్ సదుపాయం, దళారీల దోపిడీ వంటి తీవ్రమైన నిర్మాణాత్మక సవాళ్లను రైతులు ఎదుర్కొంటున్నారు. కోల్డ్ స్టోరేజీలు, వేర్‌హౌస్‌లు, ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలు, బలమైన అగ్రికల్చరల్ కోఆపరేటివ్‌ల ఏర్పాటు ద్వారా ప్రభుత్వం పెద్ద ఎత్తున వ్యవసాయ సంస్కరణలను చేపట్టవచ్చు. ఒక ప్రత్యేక ధాన్య సేకరణ యంత్రాంగం రైతులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించాలి. దీర్ఘకాలిక వ్యవసాయ సమస్యలను క్రమపద్ధతిలో పరిష్కరించడానికి ఒక పెద్ద 'రైతు అభివృద్ధి నిధి' (ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఫండ్)ను ఏర్పాటు చేయవచ్చు.

5. పోలీస్ స్టేషన్లు అవినీతి సంస్థలుగా చెడ్డపేరు తెచ్చుకున్నాయి. పోలీసు వ్యవస్థను పౌరస్నేహపూర్వక వ్యవస్థగా మార్చాల్సిన అవసరం ఉంది. పౌరులు డిజిటల్ సేవా కేంద్రాల (మీ సేవ) ద్వారా ఫిర్యాదులను సమర్పించగలిగేలా ఉండాలి. వాటిని ఎఫ్ఐఆర్‌లా మార్పు చేసే పద్ధతి ఉండాలి. ఎఫ్ఐఆర్‌ల నమోదును పారదర్శకంగా పర్యవేక్షించాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. పోలీసింగ్‌లో రాజకీయ జోక్యాన్ని గణనీయంగా తగ్గించాలి. 6. విజిలెన్స్, అవినీతి నిరోధక సంస్థలను కఠినమైన జవాబుదారీ విధానాలతో బలోపేతం చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఏటా తమ ఆస్తి ప్రకటనలను సమర్పించాలి, వీటిని స్వతంత్ర సంస్థ పర్యవేక్షించాలి. పేరున్న విశ్రాంత అధికారులు, పౌర సమాజ ప్రతినిధులతో 'యాంటీ కరప్షన్ కమిషన్'ను ఏర్పాటు చేయవచ్చును. అన్ని ప్రభుత్వ సంస్థల లావాదేవీలు, ఆమోదాలను పారదర్శక డిజిటల్ వ్యవస్థల్లోకి అనుసంధానించాలి. 7. రాష్ట్రంలో 1015శాతం కుటుంబాలు స్థిరమైన నివాసం, పోషకాహారం లేదా జీవనోపాధి లేక తీవ్ర పేదరికంలో జీవిస్తున్నాయి. ప్రభుత్వం ఈ పేదరికాన్ని నిర్మూలించడానికి ఐదేళ్ల ప్రత్యేక మిషన్‌ను ప్రారంభించవచ్చు. ప్రాథమిక రెండు గదుల ఇల్లు, ఉచిత విద్యుత్ కనెక్షన్లు, రాయితీతో కూడిన ఎల్పీజీ సదుపాయం, బియ్యం కార్డులు, ప్రత్యేక హెల్త్ కార్డులు, చిన్న వ్యాపారాల కోసం జీవనోపాధి గ్రాంట్లు, పిల్లలకు రెసిడెన్షియల్ విద్యా మద్దతు వంటివి అందించాలి. 8. ఉపాధి కల్పనకు, ఆర్థికవృద్ధికి పారిశ్రామికీకరణ కీలకం. అభివృద్ధి కేవలం కొన్ని పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా జిల్లాల అంతటా విస్తరించాలి. రాష్ట్రంలో ముఖ్యమైన రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లపై దృష్టి సారించి దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల మాస్టర్ ప్లాన్‌ను రూపొందించవచ్చు. విమానాశ్రయాల విస్తరణ, సమగ్ర పారిశ్రామిక మండలాలు పెట్టుబడులను ఆకర్షించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయపడతాయి. సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ఒక సంస్థాగత రూపంలోకి తీసుకురావాలి.

9. మీ మొదటి పదవీ కాలంలో కనీసం 10శాతం గ్రామాలు, మున్సిపాలిటీలను మంచి ప్రమాణాలతో కూడిన మోడల్ 'స్మార్ట్ విలేజ్', 'స్మార్ట్ మున్సిపాలిటీలు'గా మార్చవచ్చు. ఈ ప్రాంతాలు తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రోడ్లు, ప్రజారవాణా, వ్యర్థాల నిర్వహణ, ఆసుపత్రులు, పాఠశాలలు, పోలీసింగ్, పబ్లిక్ పార్కులు, డిజిటల్ గవర్నెన్స్‌లో ఉన్నత ప్రమాణాలను ప్రదర్శించాలి.

10. అభివృద్ధి విధానంలో మహిళా సాధికారత ప్రధాన కేంద్రంగా ఉండాలి. మహిళల ఆర్థిక భాగస్వామ్యానికి, సామాజిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు (రాం+ం) బలమైన సాధనాల్లో ఒకటిగా కొనసాగుతున్నాయి. పొదుపు సంఘాల ఉద్యమాన్ని పునరుజ్జీవింపజేయాలి. రుణాలు, రాయితీలు అప్పుల భారంగా కాకుండా ఉత్పాదక ఆస్తులుగానూ స్థిరమైన జీవనోపాధిగానూ మారేలా చూడటంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరిచే నాయకులను చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. మీ పదవీ కాలం నిజాయితీ, ధైర్యం, పరివర్తనాత్మక ప్రజా సేవకు నిదర్శనంగా గుర్తుండిపోతుందని నేను హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ మోసం..

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తూ పేదలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు.ఎంఐఎం ఒత్తిడికి లొంగి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని దుయ్యబట్టారు. నగరంలో డివిజన్ల ఏర్పాటుపై అధికారులకే క్లారిటీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మజ్లిస్ పార్టీయే ముఖ్యమని, నగర ప్రజలు కాదని విమర్శించారు. భాగ్యనగరంలో తాగునీటి ఎద్దడి, కాలుష్య నియంత్రణపై ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, చిన్న వాన పడితేనే నగరం మునిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో నేతలు రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఆ రంగం పూర్తిగా కుదేలైందని రామచందర్ రావు ఆరోపించారు. హైదరాబాద్‌ను నిజమైన విశ్వనగరంగా మార్చడం, అవినీతి రహిత పాలన అందించడం ఒక్క బీజేపీకే సాధ్యమని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పి, బీజేపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎంజీబీఎస్‌లో ఆర్టీసీ బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)లో మంగళవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. ఆగి ఉన్న ఒక ఆర్టీసీ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఆర్టీసీ సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మహబూబ్‌నగర్, గద్వాల వైపు వెళ్లే ప్లాట్‌ఫామ్ వద్ద నిలిపి ఉంది. ప్రయాణికులు బస్సు ఎక్కేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో బస్సులో ఉన్నవారు, సమీపంలోని ప్రయాణికులు భయంతో కేకలు వేస్తూ పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే అక్కడే ఉన్న ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే నీళ్లు చల్లి మంటలు బస్సు మొత్తం వ్యాపించకుండా ఆర్పేశారు

## ఒడిశాలో ఘోర ప్రమాదం.. సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి ఆరుగురి దుర్మరణం

ఒడిశాలో మంగళవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. కలహండి జిల్లా మదన్‌పూర్–రాంపూర్ బ్లాక్ పరిధిలోని గౌడ కర్లాంకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. లోపల ఉన్న విషవాయువులను పీల్చడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.

**ఒకరిని కాపాడబోయి** స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగా కడుతున్న సెప్టిక్ ట్యాంక్ లోపల ఉన్న సెంట్రింగ్ సామగ్రిని బయటకు తీయడానికి మొదట ఒక మేస్త్రీ లోపలికి దిగాడు. అయితే ట్యాంక్ లోపల ఆక్సిజన్ లేకపోవడం, విషవాయువులు దట్టంగా ముసురుకోవడంతో అతడు స్పృహతప్పి పడిపోయాడు. లోపల ఉన్న వ్యక్తిని కాపాడేందుకు ఒకరి వెనుక ఒకరుగా మరో ఐదుగురు ట్యాంకులోకి దిగారు. దురదృష్టవశాత్తూ వారు కూడా ఆ విషవాయువుల ప్రభావానికి లోనై అక్కడికక్కడే కుప్పకూలారు.

**మృతుల్లో తండ్రీకొడుకులు** ట్యాంకులో నుంచి ఎలాంటి చప్పుడు రాకపోవడంతో ఆందోళన చెందిన గ్రామస్థులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. లోపల ఉన్నవారిని వెలికితీసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే వారు అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుల్లో ముగ్గురు మేస్త్రీలు, ఒక కూలీతో పాటు ఆ ఇంటి యజమాని నిమై పాల్, అతని కుమారుడు ఆకాశ్ పాల్ కూడా ఉన్నారు.

# ప్రతి బూత్ ఏజెంట్ ఒక సైనికుడిలా పనిచేయాలి

## క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## ఎస్ ఐ ఆర్ పై పార్టీ బూత్ స్థాయి నాయకత్వం దృష్టి సారించాలి

## బూత్ ఏజెంట్ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ టౌన్ మే 26 సూర్య న్యూస్:–** హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో మంగళవారం నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రతి బూత్ ఏజెంట్ పార్టీకి సైనికుడిలా పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు, ఓటర్ల వివరాలు, ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై ప్రత్యేకంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పూర్తి స్థాయి పట్టణ వాతావరణంలో ఉండటంతో ఓటర్లను గుర్తించడం, వారి వివరాలను నిరంతరం అప్‌డేట్ చేయడం చాలా క్లిష్టమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రజలు తరచూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారడం, అద్దె ఇళ్లలో నివసించడం, ఉద్యోగాల కారణంగా చిరునామాలు మారడం వల్ల ఓటరు జాబితాలో ఖచ్చితత్వం నిలుపుకోవడం సవాల్‌గా మారుతుందని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు.గతంలో 2002లో జరిగిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియ మళ్లీ 2026లో నిర్వహించబడుతున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, బూత్ ఏజెంట్లు దీనిని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరును మ్యాపింగ్ చేసుకోవడం, కుటుంబాల వారీగా వివరాలు నమోదు చేయడం, కొత్త ఓటర్ల గుర్తింపు, మారిన ఓటర్ల వివరాల సవరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం చేస్తే భారీ నష్టం జరిగే అవకాశముందని ఎమ్మెల్యే హెచ్చరించారు. సరైన మ్యాపింగ్ లేకపోతే అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తప్పిపోవడం, డూప్లికేట్ నమోదులు పెరగడం, పోలింగ్ రోజు గందరగోళ పరిస్థితులు తలెత్తడం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. బూత్ స్థాయిలో ఒక్క చిన్న పొరపాటు కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడాలని, ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, పార్టీ బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే డివిజన్ ల వారీగా ఇంచార్జిలను



ఏర్పాటు చేయడం జరిగిందని రేపటి నుంచి ఇంచార్జ్ లు డివిజన్ లలో బూత్ స్థాయి కన్వీనర్స్,ఏజెంట్స్,డివిజన్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతర ఎంపీ కడియం కావ్య ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ ఏజెంట్ సంక్షిప్త సమాచార హ్యాండ్ బుక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,డివిజన్ అధ్యక్షులు,నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరచన హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

## మహిళ గర్భసంచి నుండి నాలుగు కేజీల కణతి తొలగింపు

## శివ రచన హాస్పిటల్ వైద్యులు డా.సోమశేఖర్ వెల్లడి



**హనుమకొండ టౌన్ మే 26 సూర్య న్యూస్:–** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని శివరచన హాస్పిటల్ నందు ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన మున్ని ఖాతూన్ (42) కు సోమవారం రోజు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ గర్భసంచి నుండి నాలుగు కేజీల కణతిని తొలగించారు. ఈ శస్త్ర చికిత్సలో హాస్పిటల్ వైద్యులు డా.సోమశేఖర్ తో పాటు అనస్తీషియా వైద్యులు డా.రమేష్, వినయ్, తరుణ్ ల్యాబ్ టెక్నీషియన్ అశోక్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన ఆస్పత్రి వైద్యులను, ల్యాబ్ టెక్నీషియన్ ను,సిబ్బందిని మున్ని ఖాతూన్ కుటుంబ సభ్యులు అభినందిస్తూ డాక్టర్ సోమశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక



**హనుమకొండ టౌన్ మే 26 సూర్య న్యూస్:–** హసన్పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయం నందు "మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక" మండల అభివృద్ధి అధికారి పి. సుమనవాని అధ్యక్షతన మంగళవారం రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కోఆర్డినేటర్స్, ఎన్జీవోలు, కోఆర్డినేషన్లో ఉన్నటువంటి అధికారులు క్షేత్రస్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ రక్షణ కొరకు,ఒక కమిటీని నియామకం కోసం 20 మంది అధికారులను ఎన్నిక చేయడం జరిగినది. మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలను బాధ్యులను చేసి బాధ్యతలు, విధులు,నిర్వర్తన కొరకు నిర్విఘ్నంగా పనిచేయాలని ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా,బాలలను రక్షించడానికి, సంరక్షించడం కొరకు నడుం బిగించాలని ఎంపీడీవో సుమన వాణి తెలిపారు. మండల స్థాయి అధికారిగా హసన్పర్తి సిడిపిఓ స్వరూప కన్వీనర్ గా పనిచేస్తారని మిగతా అధికారులందరూ క్షేత్రస్థాయిలో మండల స్థాయి అధికారులుగా పనిచేస్తూ విధి నిర్వహణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుమనవాని

హసన్పర్తి పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్

హసన్పర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. భార్గవ్

ఏ పి ఎం డి. నారాయణ

ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. పద్మ, ఎస్. కల్పన

ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సమితి కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్,

వి.స్వర్ణలత డిహెచ్ఈడబ్ల్యూ

షేర్ ఎన్జీవో జమున ఫీల్డ్ వర్కర్,

ఏ పీ ఓ జయలక్ష్మి

జయగిరి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు,

ఏ పీ ఓ జయలక్ష్మి,

జయగిరి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు,

ఏడబ్ల్యూటీ రజని దాదాపు 20 మందితో కమిటీ వేశారు.ఈ కమిటీ

మండల స్థాయిలో పనిచేస్తుందని తెలిపారు.

# శ్రీ భద్రకాళి భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం

## లబ్ధిదారులకు మొదటి నెల జీతం అందజేసిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

## న్యూ శాయంపేటలో డబుల్ బెడ్రూం ఇళ్లు, భద్రకాళి బండ్‌లో ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం

## 17 నిర్వాసిత కుటుంబాలకు మొదటి నెల వేతన నగదు పంపిణీ



**హనుమకొండ టౌన్ మే 26 సూర్య న్యూస్:–** భద్రకాళి దేవాలయ మాడవీధుల నిర్మాణం కోసం తమ భూములను స్వచ్ఛందంగా అప్పగించిన 17 నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పూర్తి స్థాయిలో అండగా నిలిచింది. రెండు నెలల క్రితం న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలను కుడా కార్యాలయంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ కలెక్టర్, కుడా వైస్ ఛైర్మన్ ఛాహత్ బాజ్ పాయ్ కలిసి లక్కీ డ్రా ద్వారా అత్యంత పారదర్శకంగా కేటాయించిన సంగతి తెలిసిందే. ఆ ఇళ్ల కేటాయింపుతో పాటుగా, గత నెలలోనే ఆయా కుటుంబాల్లోని ఒకరికి భద్రకాళి బండ్ ప్రాజెక్టులో ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రభుత్వం వారికి ఆర్థిక భరోసానిచ్చింది. ఈ నేపథ్యంలో, ఉద్యోగంలో చేరి విజయవంతంగా మొదటి నెల పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఈరోజు కుడా కార్యాలయంలో మొదటి నెల జీతాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పీవో అజిత్ రెడ్డి కలిసి లబ్ధిదారులకు మొదటి నెల వేతన నగదును స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా ఇల్లు, ఉద్యోగంతో పాటు మొదటి నెల జీతం కూడా సకాలంలో చేతికి అందడంతో ఆ 17 నిర్వాసిత కుటుంబాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు పునరావాసంతో పాటు ఉపాధి కల్పించి ఆదుకున్నందుకు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు, కుడా అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్ధరాత్రి అశ్వాపురంలో హైడ్రా..!

## పోలీసుల మోహరింపు

## విగ్రహాలను ఆర్ అండ్ బి అధికారులు

## జెసిబిల సహాయంతో తొలగింపు..



**అశ్వాపురం మే 26 సూర్య న్యూస్:–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి వేళలో హైడ్రా తరహా చర్యలు కలకలం రేపాయి. మణుగూరు కొత్తగూడెం ఆర్ అండ్ బి రహదారి డివైడర్ క్రాసింగ్ ల వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, నందమూరి తారక రామారావు. దొడ్డి కొమరయ్య,విగ్రహాలను ఆర్ అండ్ బి అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో జేసీబీల సహాయంతో తొలగించారు.అర్ధరాత్రి ఆపరేషన్ చేపట్టడంతో స్థానికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.విగ్రహాల తొలగింపుకు భారీ సంఖ్యలో పోలీసులు మోహరించగా, రహదారి మొత్తం పోలీసు వాహనాలు, జేసీబీలు, అధికారుల హడావుడితో నిండిపోయింది. ఈ చర్యల కారణంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలిగింది. వాహనదారుల కు ఇబ్బందులు ఏర్పడ్డాయి. సుమారు 30 నిమిషాల పాటు వాహనాలకు అంతరాయం ఏర్పడింది.అభివృద్ధి పేరుతో ప్రజల భావోద్వేగాలపై బుల్డోజర్ నడపడం సరికాదు" అని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు అధికారులు మాత్రం ట్రాఫిక్ భద్రత దృష్ట్యా చర్యలు తీసుకున్నామని చెబుతున్నట్లు సమాచారం.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట మండల మే 26 సూర్య న్యూస్ :–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో ప్రసిద్ధి చెందిన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య – బీర్ల అనిత తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను బీర్ల అయిలయ్యకి అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మరియు అర్చకులు సింహాచలం దేవస్థానం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వారికి వివరించారు. స్వామివారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని బీర్ల అయిలయ్య – అనిత దంపతులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. భక్తులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన ద్వారా మరింత సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉంటామని బీర్ల అయిలయ్య తెలిపారు.



# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్ కుంజ జాను



**అశ్వాపురం మే 26 సూర్య న్యూస్:–** ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, ఉపాధి హామీ పథకం కింద చెమటోడ్చి పనిచేస్తున్న కూలీల ఆరోగ్యంపై స్థానిక సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మంగళవారం దూరం వారిగూడెం పరిధిలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి సర్పంచ్ స్వయంగా వెళ్లి కూలీల పరిస్థితిని గమనించారు.కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా, వారి శరీరానికి తక్షణ శక్తినిచ్చేందుకు సర్పంచ్ తన స్వంత ఖర్చులతో కూలీలందరికీ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కరుడుగట్టే ఎండల్లోనూ గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఉపాధి కూలీల ఆరోగ్యం మాకు ముఖ్యం అని భావించి వారు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకే ఈ చిన్న ప్రయత్నం చేశానన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుంజ జాను మాట్లాడుతూ.. కూలీలు పనుల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీడపట్టున విశ్రాంతి తీసుకుంటూ తగినన్ని నీళ్లు తాగాలని సూచించారు. చల్లని మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లు. తాగుతూ బీపీ సుగర్ చెక్ చేసే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఎండలో పనిచేసే తమకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందించినందుకు ఉపాధి హామీ కూలీలు సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరావత్ హర్ష నాయక్, కార్యదర్శి బానోతు ప్రతాప్ , వీ. షరాన్ శాంతి, +. రమణ, ఎ.లలిత,పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



**వలిగొండ మే 26 సూర్య న్యూస్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలో మహిళా వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల విద్యా ప్రాధాన్యత, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.అందరూ కలిసి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు తమ వంతు కృషి చేస్తామని సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల తహశీల్దార్ దశరథ నాయక్ ,ఐసిడిఎస్ రామన్నపేట ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణ,వలిగొండ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి , అంగన్వాడి సూపర్వైజర్ ధనమ్మ, పారిజాత, పురోహితులు నందిబట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి, ఆంజనేయులు, నందిబట్ల శ్రీకర్, ఏపీఎం అంజయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు హాజరయ్యారు.

సూర్య

బుధవారం 27 - 05 -2026

# విత్తన దుకాణాలలో విజిలెన్స్ ఆకస్మిక తనిఖీ



**కొండమల్లేపల్లి మే26 సూర్య న్యూస్ :-** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో విత్తనాలు అమ్మే దుకాణాలలో ఆకస్మికంగా విజిలెన్స్ అధికారులు తనకి చేశారు. దుకాణాల్లో అందుబాటులో ఉన్న విత్తనాలకు సంబంధించి అన్ని రసీదులను పరిశీలించి, రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా రసీదులు పొందాలని సూచించారు. లైసెన్స్ కలిగిన దుకాణాలలోనే విత్తనాలు కొనాలని సూచించారు. కొన్న విత్తనానికి రసీదు తీసుకోవాలని సూచించారు. ఊర్లలో తిరిగి విత్తనాలు అమ్మేవారి నుంచి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని రైతులకు సూచించారు. విత్తన డీలర్లు నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే వారిపైన చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ గౌస్ పాషా, మండల వ్యవసాయ అధికారి జానకిరాము తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో విషాదం… 'సునామీ స్వింగ్' నుంచి జారిపడి యువకుడి మృతి

బీహార్‌లోని నలందా జిల్లాలో జరుగుతున్న ప్రసిద్ధ రాజ్‌గిర్ మల్మాస్ జాతరలో ఘోర విషాదం చోటుచేసుకుంది. సోమవారం రాత్రి "సునామీ" అని పిలిచే స్వింగ్‌పై నుంచి జారిపడి 25 ఏళ్ల యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. స్వింగ్ కదులుతున్న సమయంలో సేఫ్టీ బెల్ట్ ఊడిపోవడంతో ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నవాడా జిల్లా నార్దిగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిక్కు గ్రామానికి చెందిన అమన్ కుమార్ (25) సోమవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి జాతరకు వచ్చాడు. రాత్రి 11:50 గంటల సమయంలో తన సోదరుడు ప్రిన్స్‌తో కలిసి సునామీ స్వింగ్ ఎక్కాడు. రైడ్ మొదలైన కొద్దిసేపటికే సేఫ్టీ బెల్ట్ తెరుచుకోవడంతో అమన్ అదుపుతప్పి కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అమన్‌ను స్థానికులు, పోలీసులు వెంటనే రాజ్‌గిర్ సబ్-డివిజనల్ ఆసుపత్రికి తరలించారు.

ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పావాపురిలోని వర్ధమాన్ మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌కు, అక్కడి నుంచి పాట్నా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అయితే, పాట్నాకు తీసుకెళుతుండగా

మార్గమధ్యంలోనే అమన్ మృతి చెందాడు.

# ఉపాధి పనులలో ఎక్కువ మొత్తంలో కూలీలు పాల్గొనాలి



**వలిగొండ మే 26 సూర్య న్యూస్:** ఉపాధి హామీ పనులలో ఎక్కువ మొత్తంలో కూలీలు పాల్గొనే విదంగా ప్రయత్నిచాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో కొనసాగుతున్న మొర్ల కుంట అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 85 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొని ఈ కుంట పనుల ద్వారా వెలువడిన మట్టిని రైతులకు వ్యవసాయ పొలాలకు ఉపయోగపడుతుందని పంపిణీ చేయడంతో వారు సంతృప్తి చెందారు. ఉపాధి హామీ పనులలో ఎక్కువ సంఖ్యలో కూలీలు పాల్గొనే విధంగా అవగాహన కల్పించారు. కూలీలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు పనిస్థలంలో గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో టెంట్, పరిశుభ్రమైన తాగునీరు,వైద్య సదుపాయం మరియు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ పరశురాశీ, పంచాయతీ కార్యదర్శి సైదులు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శత ప్రశ్న శరసంధానం గ్రంథం ఆవిష్కరణ - రమణానంద మహర్షి



**11 భాషల్లో ఆవిష్కరణ**

**సాయిబాబాపై అసత్య ప్రచారాలు నేపథ్యంలో సత్యాలు తెలియజేయడానికే గ్రంథావిష్కరణ**

**ఆధ్యాత్మిక మహానుభావుడు గురించి అవగాహన లేకుండా విమర్శలు**

**షిరిడి సాయిబాబా జీవితం మానవత్వం సేవాభావం సమానత్వానికి ప్రతీక**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్** షిర్డీ సాయిబాబాపై ఇటీవల కాలంలో పలువురు వ్యక్తులు చేస్తున్న వివిధ ఆరోపణలకు స్పష్టతనిస్తూ, ప్రామాణిక ఆధారాలతో సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి రచించిన "శత ప్రశ్న శరసంధానం" గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు. నాగిరెడ్డిపల్లిలోని రమణేశ్వరంలో సోమవారం ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరిగింది. షిర్డీ సాయిబాబా జీవితం, బోధనలు, ఆధ్యాత్మిక పరంపరపై వస్తున్న సందేహాలు, విమర్శలు, ఆరోపణలకు సమాధానంగా ఈ గ్రంథాన్ని సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శత ప్రశ్న శరసంధానం పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని సిద్ధగురు రమణానంద మహర్షి మొత్తం 11 భాషల్లో రచించడం విశేషం. భక్తుల్లో నెలకొన్న అనేక సందేహాలకు చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రామాణిక ఆధారాలతో సమగ్ర వివరణ ఇవ్వడమే ఈ గ్రంథం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ షిర్డీ సాయి దేవాలయాల నిర్వాహకులు, ట్రస్టు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాయి మందిరాల ప్రతినిధులు మాట్లాడుతూ, సాయిబాబాపై అసత్య ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సిద్ధగురు రమణానంద మహర్షి ప్రసంగిస్తూ, ఏ ఆధ్యాత్మిక మహానుభావుడి గురించి అయినా అవగాహన లేకుండా విమర్శలు చేయడం సమాజంలో అయోమయానికి దారితీస్తుందని అన్నారు. సాయిబాబా జీవితం మానవత్వం, సేవాభావం, సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. భక్తుల సందేహాలకు సమగ్ర సమాధానంగా ఈ గ్రంథాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. రమణేశ్వరంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం స్వీకరించిన లయన్ గాదె మాధవరెడ్డి



**అశ్వాపురం మే 26 సూర్య న్యూస్ ,** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి లయన్ గాదె మాధవరెడ్డికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని మంగళవారం డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయడంలో గాదె మాధవరెడ్డి సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సభ్యత్వాన్ని ఆహ్వానించి అందజేసిన డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు కు లయన్ గాదె మాధవరెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ మోర్తాల సిద్ధారెడ్డి , సామాజిక సేవకులు మరియు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్ణ గిరిలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం





**వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం**

**వేయి నామాల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చన**

**బంగారు బావి నుండి సువర్ణ బిందెతో తీసుకువచ్చిన తీర్థంతో స్వామి వారికి అభిషేకం**

**శ్రీవారి మహాన్న ప్రసాదాన్ని స్వీకరించిన 3000 మంది భక్తులు**

**సహస్ర దీప కాంతుల వెలుగుతో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు**

**నైనానందకరంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా మంగళవారం 3000 మంది భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణ లతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.



# సింగరేణి సమ్మర్ క్యాంపులో అక్రమాలు

## క్రీడాకారులకు ఇవ్వాల్సిన డ్రెస్సులు నచ్చిన వారికి ఇచ్చిన అధికారులు

## -ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్



**రామగిరి మే 26 సూర్య న్యూస్:-** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణి ఆర్జీ 3 ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుని అక్రమాలు జరిగాయని ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. సెంటినరీ కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న చిన్నారులందరినీ ఒకేలాగా చూడలేదని, అధికారులకు ఇష్టం వచ్చినవారికి ఒక న్యాయం ఇష్టం లేని వారికి మరొక న్యాయం జరిగిందన్నారు. క్రీడాకారుల శిక్షణ, పోషకాహారం కోసం సంస్థ రూ.15 లక్షలు కేటాయించినప్పటికీ ఆ నిధులు పూర్తిస్థాయిలో పిల్లల కోసం వినియోగించలేదని ఆరోపించారు. ప్రతి క్రీడాకారుడికి రోజూ ఇవ్వాల్సిన గుడ్లు, అరటిపండ్లు పూర్తిగా పంపిణీ చేయకుండా మధ్యలోనే మాయమయ్యాయన్నారు. నాసిరకం పౌష్టికాహారం అందించి పిల్లల ఆరోగ్యంతో ఆటలాడిన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరికీ ఇవ్వాల్సిన టీ-షర్టులను కొందరికే పరిమితం చేయడం వెనుక ఎవరి ఆశీస్సులు ఉన్నాయో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. అధికారులకు తెలిసే ఈ దోపిడీ జరుగుతోందని, క్రీడాకారుల పేరుతో వచ్చే నిధులను కొందరు స్వాహా చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రాక్టర్ ఢీకొని ఇద్దరికి గాయాలు.



**డోర్నకల్ ప్రతినిధి మే 26 సూర్య న్యూస్:-** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో సోమవారం ప్రమాద ఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వేగంగా వచ్చిన ట్రాక్టర్ ఓ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. గాయపడిన వారి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బాలికల హక్కును పరిరక్షించాలి





**అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి**
**బాల్యవివాహాలను అరికట్టాలి**
**బాలికల హక్కుల అవగాహనకు**
**ప్రత్యేక ప్రచార రథం**
**బాల్యవివాహాల వల్ల ఆరోగ్యం విద్య**
**భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావాలు**
**బాల్య వివాహాల నిర్మూలనకు**
**పోస్టర్లు ఆవిష్కరణ**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్** బాలికల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళా శిశు వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రెండవ రోజైన మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఐ డి ఓ సి కార్యాలయ ప్రాంగణం లోబాల్య వివాహాల పట్ల అవగాహన, బాలికల భవిష్యత్తు కోసం సమాజం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పిలుపు నిచ్చారు. అనంతరం బాల్య వివాహాల అవగాహన కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార రథాన్ని అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో బాలికల హక్కులను పరిరక్షించడం, బాల్య వివాహాలను అరికట్టడం, బాలికలకు విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రచార రథం ద్వారా గ్రామాలలో, సంస్కృతిక కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించను న్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై కలిగే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు వివరించనున్నారు. ముఖ్యంగా బాలికలు విద్యను కొనసాగించి స్వయం సాధికారత సాధించేలా తల్లిదండ్రులను చైతన్యపరచ నున్నారు.

18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని, బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి సమాచారంఇవ్వాలని. సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రచార రథంలో బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లు, సందేశాలు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా సంక్షేమ సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, సివిల్ సప్లై అధికారి రోజా రాణి. సీడీపీఓ శైలజ. జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది. సాంస్కృతిక కళా సారధి బృందం సభ్యులు. తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి**
**సన్న రకాలైన వరి విత్తనాలను ప్రోత్సహించాలి**
**పత్తిలో హెచ్టి కాటన్ ను ప్రభుత్వం నిషేధించింది**
**క్యాన్సర్ కారకమైన యూరియా వాడకం తగ్గించాలి**
**నానో యూరియాను ప్రోత్సహించాలి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్** డీలర్లు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ వెంకారెడ్డి డీలర్లను హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో అన్ని విత్తన, ఎరువుల డీలర్లకు సమావేశం మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడ కల్తీ విత్తనాలు అమ్మకుండా చూడాలని, సన్న రకాలైన వరి విత్తనాలని ప్రోత్సహించాలని డీలర్లను ఆదేశించారు. అలాగే జిల్లాలో ఎక్కడ కల్తీ విత్తనాలు అమ్మిన వాటిని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పడం జరిగింది. పత్తిలో హెచ్టి కాటన్ ప్రభుత్వ నిషేధించిందని తెలియపరిచారు దీనిని ఎక్కడ కూడా జిల్లాలో అమ్మ రాదని తెలిపారు. అదేవిధంగా యూరియా కి సంబంధించి అందరూ యూరియాను యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిపార్ట్మెంట్ ని కోరడం జరిగింది. నానో యూరియానిప్రోత్సహించా ల్సిందిగా అందరి డీలర్లని ఆదేశించారు. క్యాన్సర్ కారకమైన యూరియాని తగ్గించాలని డీలర్ల అందరిని కోరారు.




అదేవిధంగా రైతులని అవగాహనపరిచి యూరియా వాడకాన్ని తగ్గించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, సహాయవ్యాప్ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, విత్తన, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క విగ్రహ శంకుస్థాపన - ఎమ్మెల్యే కుంభం





**గతంలో బెల్లి లలిత పోరాటాన్ని**
**స్ఫూర్తిని స్మరించుకున్న సీఎం**
**27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ**
**నెరవేరింది**
**బిల్లు లలితతో అమరులైన ఐదు**
**కుటుంబాలకి ఆర్థిక సాయం అందిస్తాం**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్** తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక శిఖరం, అమరవీరురాలు బెల్లి లలితక్క త్యాగం యావత్ తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ కీర్తించేలా ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు. భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బెల్లి లలితక్క విగ్రహ నిర్మాణానికి మంగళవారం ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి వచ్చినప్పుడు లలితక్క పోరాటాన్ని, ఆమె త్యాగాన్ని ప్రత్యేకంగా స్మరించుకున్నారని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా, కుల సంఘాలు, ప్రజా నాయకులు, ఉద్యమకారులు, లలితక్క అభిమానులు అందరూ కలిసికట్టుగా చేసిన కృషి వల్లే ఈ రోజు శంకుస్థాపన సాధ్యమైందని ఆయన అభినందించారు. భువనగిరి ప్రజల 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ, కల ఈ రోజుతో నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. బెల్లీ లలితక్కతో అమరులైన ఐదు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వేంకటేశ్వర్లు, గ్రంథాలయ చర్మైన్ ఆవైస్ చిస్తి, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్లు తుమ్మేటి పాండు, తోటకూర విజయలక్ష్మి-వెంకటేష్, బర్రె పూజిత జహంగీర్, గుర్రాల సంతోష్ శ్రీనివాస్, కుక్క దువ్వ పద్మా సోమయ్య, చీమల రాజు, బింగి నరేష్, బొంత నర్సింగరావు, పోలిశెట్టి అనిల్, బురాన్, జలిగం విఘ్నేష్, జంగిటి వినోద్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, విగ్రహ కమిటీ సమన్వయ కర్తలు బెల్లి లలితక్క కుమారుడు సూర్య ప్రకాష్, జన్ని వెన్నెల, నరాల నిర్మల వెంకట స్వామి, పాక మల్లేష్, ఎల్లమల జంగయ్య, మాజీ కౌన్సిలర్స్ ఉదరి లక్ష్మీ సతీష్, వడిచెర్ల కృష్ణ, క్యామ మల్లేష్, సామ మల్లారెడ్డి, భట్టు రామచంద్రయ్య, భువనగిరి శ్రీనివాస్ నేత, బెల్లి లలితక్క కూతురు స్నేహలత, హైకోర్ట్ అడ్వకేట్ కదిరె కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, శ్రీ కృష్ణ యాదవ జిల్లా ఉత్త వీరేశం పాల్గొన్నారు.

## నాకు ఏపీ పోలీసుల నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు: ప్రొఫెసర్ నాగేశ్వర్

ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మంగళవారం తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనకు ఆంధ్రప్రదేశ్ పోలీసుల నుంచి ఎలాంటి నోటీసులు అందలేదని స్పష్టం చేశారు. తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం, తప్పుడు సమాచారంపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు ఆయన వివరించారు. ఇటీవల

ఒక టీవీ చర్చా కార్యక్రమంలో పవన్ కల్యాణ్, అమిత్ షా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించి నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే.

## తక్వా ఇఖ్లాస్‌తో కుర్బానీ మానవత్వమే ఈద్ అల్-అధా సందేశం - మంజుల పత్తిపాటి

**మనిషిని మతంతో కాకుండా మనసుతో కొలవాలి**
**మనిషికి ఇప్పుడు కావలసింది సంపద కాదు ఇన్సానియత్**
**బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్** తక్వా ఇఖ్లాస్‌తో కుర్బానీ మానవత్వమే ఈద్ అల్-అధా సందేశమని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, ప్రముఖ కవయిత్రి, రచయిత మంజుల పత్తిపాటి తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈద్ అల్-అధా పవిత్ర పండుగ కేవలం ఆనందోత్సవం మాత్రమే కాదని, ఈ పండుగ ద్వారా మనిషి తన అహంకారాన్ని కుర్బానీ చేసి, నఫ్స్ ను నియంత్రించుకోవాలని తెలిపారు. స్వార్థాన్ని విడిచిపెట్టి, ఇఖ్లాస్ తో జీవించే హృదయంలోనే అల్లాహ్ రహ్మత్ ఉంటుందని ఆమె అన్నారు. మనిషిని మతంతో కాకుండా మనసుతో కొలవాలని ఈ పండుగ ప్రపంచానికి సందేశం ఇస్తోందన్నారు. ప్రపంచానికి ఇప్పుడు కావాల్సింది సంపద కాదు, ఇన్సానియత్ అని తెలిపారు. క్రోధాన్ని రహ్మత్‌గా, ద్వేషాన్ని ముహబ్బత్‌గా, అహంకారాన్ని వినయంగా మార్చడమే నిజమైన ఇబాదత్ అని ఆమె పేర్కొన్నారు. అల్లాహ్ రహ్మత్, బరకత్, సలాం ప్రతి హృదయంలో నూరుగా నిండాలని ఆకాంక్షిస్తూ ఈ పవిత్ర పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్‌వాడి కేంద్రాలలో ఫుడ్ ఫెస్టివల్



**రామగిరి మే 26 సూర్య న్యూస్:-** రామగిరి మండలం కల్వచర్ల, బుధవారం పేట, రాజాపూర్ గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. వివిధ రకాల పోషకాహార వంటకాలను ప్రదర్శించి, పిల్లలకు సమతుల్య ఆహారం అందించడం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు. పిల్లలు ఎండాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. రాజాపూర్ అంగన్ వాడీ కేంద్రంలో ప్రజా ప్రతినిధులు స్వయంగా బాలామృతం లడ్డు తయారు చేసి పంపిణీ చేశారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో సర్పంచులు రేండ్ల శారద, కన్నూరి రవీందర్, పులెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉప సర్పంచ్ కలవైన శ్రీకాంత్, వార్డు సభ్యులు రాకేష్, చంద్రశేఖర్, మల్యాల పద్మ మోహన్ గౌడ్, పుల్లెల సుజాత, పంచాయతీ కార్యదర్శి దాసరపు కిరణ్, అంగన్‌వాడి టీచర్లు బావు శ్రీదేవి, మంగ, జ్యోతి, ఆశ వర్కర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి : డాక్టర్ రాంచంద్రు నాయక్.



**డోర్నకల్ ప్రతినిధి సూర్య న్యూస్ :-** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన “99 రోజుల ప్రజా పాలన ప్రజలకు ప్రగతి” కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి బాల్య వివాహ నిరోధక ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజానికి శాపంగా మారాయని, వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు పరిరక్షణలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్య వివాహాలను అరికట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, బీఎల్ఏలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పత్రిక విలేకరులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలి దుమారం బీభత్సం





**రామగిరి మే 26 సూర్య న్యూస్:-** రామగిరి మండలం బుధవారం పేటలో మంగళవారం వీచిన గాలి దుమారం బీభత్సాన్ని సృష్టించింది. పంచాయతీ పరిధిలోని తెనుగుపల్లిలో వీచిన గాలి దుమారానికి పెయ్యల కనుకయ్య ఇంటి ముందు వేసిన ఇనుప రేకులు పైపులతో సహా లేచి సమీపంలోని వేల్పుల శ్రీనివాస్, వేల్పుల సంతోష్, వేల్పుల మల్లికార్జున్ ఇళ్ల మీద పడి పడిపోవడంతో ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగినప్పటికీ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## అంబేద్కర్ విగ్రహం తొలగింపుపై దళిత సంఘాల కొవ్వొత్తుల ర్యాలీ...

**అశ్వాపురం మే 26 సూర్య న్యూస్ :-** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి ఆర్ అండ్ బి అధికారులు తొలగించడాన్ని నిరసిస్తూ మంగళవారం రాత్రి దళిత సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుండి గౌతమి నగర్ కాలనీ గేటు వరకు భారీ సంఖ్యలో దళిత సంఘాల నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి తొలగించడం సరైన చర్య కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విగ్రహాన్ని తిరిగి యథాస్థానంలో ఏర్పాటు చేయాలని, ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీ మొత్తం జై భీమ్ నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పండించిన ప్రతి గింజా కొనేవరకు వదిలిపెట్టం





**శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్రెడ్డి**
**మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోకి ప్రవేశించిన బిజెపి బస్సు యాత్ర**
**ధాన్యం 25 శాతం కూడా కొనుగోలు జరగలేదు**
**అకాల వర్షంతో ధాన్యం తడిస్తే పకృతి మీద నెపం వేయాలని చూస్తున్న ప్రభుత్వం**
**దళారుల చేతుల్లో దగా పడుతున్న రైతులు**
**రైతులకు భరోసాగా బిజెపి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలను చివరి గింజ వరకు కొనేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. రైతు గోస భాజపా భరోసా పేరుతో చేపట్టిన బస్సు యాత్ర మంగళవారం యాదాద్రి జిల్లా వడపర్తి కి చేరుకున్న సందర్భంగా, రాష్ట్రంలో 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని ముఖ్యమంత్రి గారు గొప్పలు చెబుతున్నారు. కానీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో 25 శాతం కూడా కొనుగోలు జరగలేదని, దళారుల చేతిలో రైతులు దారుణంగా మోసపోతున్నారన్నారు. కావాలనే కొనుగోళ్లను మూడు వారాలు ఆలస్యం చేశారని, వర్షాలకు ధాన్యం తడిసి పాడైపోతే, ఆ నెపం ప్రకృతి మీద నెట్టేసి చేతులు దులుపుకోవాల న్నదే ఈ ప్రభుత్వ కిరాతక ఆలోచనని తెలిపారు. రైతులకు మేమున్నామని భారతీయ జనతా పార్టీ పూర్తి భరోసా ఇస్తోందన్నారు. కల్లాల్లో ఉన్న ఆఖరి గింజ కొనుగోలు చేసే వరకు రైతుల పక్షాన బిజెపి పోరాడుతూనే ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోదాం నగేష్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, సూర్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వేముల అశోక్, గౌతమ్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ్ రెడ్డి, మాయ దశరథ, ఏలే చంద్రశేఖర్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,

జిల్లా ఉపాధ్యక్షులు జైనాపలి శ్యామ్ సుందర్ రెడ్డి , పట్నం శ్రీనివాస్, గూడూరు నారోత్తం రెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా కోశాధికారి సోమ నరసయ్య, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి మేడి కోటేష్, లక్ష్మి నారాయణ, వైజయంతి, మంగు నరసింహారావు, రత్నపురం బలరాం, రత్నపురం శ్రీశైలం, వైజయంతి తదితరులు పాల్గొన్నారు.

## బజానా తండాలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం.

**గుడుంబా, నల్ల బెల్లం స్వాధీనం.. 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.**



డోర్నకల్ ప్రతినిధి మే 26 సూర్యా న్యూస్:- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ అంజలి ఆధ్వర్యంలో బజానా తండా గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున 05:20 గంటల నుంచి 07:30 గంటల వరకు గ్రామంలోని సుమారు 120 ఇండ్లు మరియు పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 15 వాహనాలను పోలీసులు గుర్తించారు. అదేవిధంగా అక్రమంగా నిల్వ ఉంచిన 100 కిలోల నల్ల బెల్లం, 20 లీటర్ల గుడుంబా, 20 కిలోల పట్టిక, 16 బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ ఘటనలకు సంబంధించి బాధ్యులపై కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్తులకు దొంగతనాల నివారణ, రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, గంజాయి మరియు సైబర్ నేరాల ప్రమాదాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కమలాపూర్: దగ్ధమైన తాటివనాన్ని పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్



కమలాపూర్ మే 26 సూర్య న్యూస్ : కమలాపూర్ మండల కేంద్రంలో ఇటీవలే జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన తాటివనాన్ని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును, నష్టపోయిన రైతుల వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల ఇలాంటి అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం కారణంగా తాటివనం పూర్తిగా కాలిపోవడంతో.. గీత కార్మికులు తమ ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారని అన్నారు. అలాగే, సమీపంలోని రైతుల విద్యుత్ వైర్లు, మోటార్లు, పైపులతో పాటు చేతికొచ్చిన ధాన్యం కూడా అగ్నికి ఆహుతైపోయిందని పేర్కొన్నారు. "ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధి కోల్పోయిన గీత కార్మికులను, తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి." మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. ఈ పర్యటనలో ఈటల రాజేందర్ వెంట స్థానిక ప్రజాప్రనీధులు , కమలాపూర్, శనిగరం సర్పంచ్‌లు పబ్బు సతీష్, కొత్తపల్లి రాజు, సీనియార్ నాయకులు బండి కళాధర్, మౌటం సంపత్, మల్లయ్య, శ్రీనివాస్ రాజేశ్వరరావు, మేడిపల్లి రాంబాబు, మల్లేష్, రవి, రత్నాకర్, రాజేందర్, రమేష్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఐకేపీ, వీఓఏల సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సంఘీభావం



వేములవాడ టౌన్ మే 26 సూర్యా న్యూస్ :- తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఐకేపీ, వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. మంగళవారం వేములవాడ రూరల్, అర్బన్ మండలాల పరిధిలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐకేపీ, వీఓఏలు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతూ కాలం వెల్లదీస్తున్నారని కడారి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోగా, రోజురోజుకూ పనిభారం మాత్రం విపరీతంగా పెరుగుతోందని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెలకు కనీస వేతనం రూ.26 వేల చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ కొవ్వశి రాజు ప్రత్యేక చొరవ



అశ్వారావుపేట ప్రతినిధి మే 26 సూర్య :- అశ్వారావుపేట మండలం పరిధి వినాయకపురం గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాల అభివృద్ధికి గ్రామ సర్పంచ్ కొవ్వశి రాజు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్‌ను పాఠశాలకు ఆహ్వానించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గ్రామ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కొవ్వశి రాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలతో కలిసి పాఠశాల పరిస్థితులను పరిశీలించిన ఎంఈఓ ప్రసాద్, సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో గ్రామ ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన ఊరి పాఠశాల మన అందరి బాధ్యత అనే భావనతో సర్పంచ్ కొవ్వశి రాజు ముందుండి పనిచేయడం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది అని, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులు కూడా సహకరించాలని ఆయన కోరారు.

## బీరిశెట్టిగూడెంలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన.

**10 లక్షల వ్యయంతో నిర్మాణం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రాంచంద్రు నాయక్.**



డోర్నకల్ ప్రతినిధి మే 26 సూర్య న్యూస్:- తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో మంజూరైన గ్రామ సమాఖ్య భవన నిర్మాణం మరియు శిలాఫలకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. గ్రామ సమాఖ్య భవనం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, బీఎల్‌ఏలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాన్సువాడ పట్టణంలో ఆత్మ కమిటీ చైర్మన్, సభ్యుల పదవి బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి జిల్లా బ్యూరో మే 25 సూర్య న్యూస్ :- బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఆత్మ కమిటీ చైర్మన్, సభ్యుల పదవి బాధ్యతల స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ గా మాసాని రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, ఖాలేఖ్, గురు వినయ్, నార్ల సురేష్, మధుసూదన్, యండి. దావూద్, మాజీద్, బాన్సువాడ పట్టణ, గ్రామీణ, మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల పురస్కార్ అవార్డుకు దరఖాస్తులు చేసుకోవాలి : జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు

హైదరాబాద్ జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్ :- హైదరాబాద్ జిల్లాలో ప్రతిభావంతులైన 5-18 ఏళ్ల లోపు బాల బాలికలు 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' అవా ర్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధైర్య సాహసాలు, సామాజిక సేవ, క్రీడలు, కళలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి రంగాల్లో విశేష ప్రతిభ చాటిన బాల బాలికలు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు జులై 31 లోపు ష్ట్రజూం://ఖుఖుతీసం.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు డీసీపీవో శ్రీనివాస్ చరవాణి 8499888255 ను సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బి.సి, ఇ.బి.సి. విద్యార్థుల స్కాలర్షిప్ దరఖాస్తుకు చివరి తేదీని 31 మే 2026

హైదరాబాద్ జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్ :- హైదరాబాద్ జిల్లాలోని 2025-26 విద్యా సంవత్సరమునకు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులైన బి.సి, ఇ.బి.సి. విద్యార్థుల స్కాలర్షిప్ దరఖాస్తు చివరి తేదీని 31/05/2026 వరకు పొడిగించడమైనదని ప్రభుత్వ, ప్రైవేట్ అర్హులైన విద్యార్థులు టీజి ఈపాస్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరని ఉప సంచాలకులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.ఆశన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## హైదరాబాద్‌కు వచ్చేసిన బెంగళూరు ఫేమస్ 'ఊట'.. తెలుగు రుచులకు కొత్త అడ్డా

బెంగళూరులో ప్రాంతీయ వంటకాలకు పేరుగాంచిన 'ఊట' రెస్టారెంట్ ఇప్పుడు హైదరాబాద్ నగర వాసులకు అందుబాటులోకి వచ్చింది. నగరంలోని హైటెక్ సిటీ (మాదాపూర్)లో తమ కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించింది. అచ్చమైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, నైజాం వంటకాలను అందించడమే ఈ రెస్టారెంట్ ప్రత్యేకత. టోటల్ ఎన్విరాన్‌మెంట్ హాస్పిటాలిటీ ఈ రెస్టారెంట్‌ను నిర్వహిస్తోంది. ఇక్కడి మెనూలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రసిద్ధ వంటకాలకు పెద్దపీట వేశారు. స్టార్టర్స్‌లో శికంపూరి కబాబ్స్, నెల్లూరు చేపల వేపుడు, బాపట్ల కోడి వేపుడు వంటివి అందిస్తుండగా, ప్రధాన వంటకాల్లో హలీమ్-ఎ-ఖాస్, ముద్దపప్పుతో పచ్చి పులుసు, నాటు కోడి పులుసు, పీతల ఇగురు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వీటితో పాటు డెజర్ట్స్‌లో ఆత్రేయపురం పూతరేకులు, మచిలీపట్నం బందరు హల్వా వంటి సంప్రదాయ రుచులను కూడా అందిస్తున్నారు. అంతేకాకుండా, గుంటూరు ఓల్డ్ ఫ్యాషన్డ్, గోంగూర హైబాల్ వంటి వినూత్న కాక్‌టెయిల్స్ కూడా మెనూలో ఉన్నాయి. కర్ణాటకలో విజయం సాధించిన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆహార సంస్కృతులను పరిచయం చేయాలనుకోవడం సహజమైన ముందడుగు అని టోటల్ ఎన్విరాన్‌మెంట్ వ్యవస్థాపకుడు కమల్ సాగర్ పేర్కొన్నారు.

ప్రస్తుతం సోషల్ మీడియా, ఫుడ్ ప్లాట్‌ఫామ్స్‌లో ఈ రెస్టారెంట్ గురించి మంచి చర్చ జరుగుతోంది. హైదరాబాద్‌లో సంప్రదాయ తెలుగు, నైజాం వంటకాలను ఆధునిక వాతావరణంలో ఆస్వాదించాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపికగా నిలుస్తోంది.

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్: భారీ ప్లాన్ తో రంగంలోకి బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్!

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది. నగరంలోని కొంపల్లి ప్రాంతంలో 5.6 ఎకరాల స్థలంలో ఒక ప్రీమియం రెసిడెన్షియల్ హౌసింగ్ ప్రాజెక్టును అభివృద్ధి చేసేందుకు జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.850 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తోంది. ఈ ఒప్పందం కింద, భూ యజమానితో కలిసి బ్రిగేడ్ ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనుంది. అయితే, భూ యజమాని వివరాలను కంపెనీ వెల్లడించలేదు.

## ఆవులు ఉత్తర-దక్షిణాలుగా ఎందుకు నిలబడతాయి?... ఇంకా వీడని మిస్టరీ!

పచ్చిక బయళ్లలో మేస్తున్న పశువులను ఎప్పుడైనా గమనించారా? చాలా ఆవులు, జింకలు ఉత్తర-దక్షిణ దిక్కుల వైపే తిరిగి నిలబడతాయని, విశ్రాంతి తీసుకుంటాయని మీకు తెలుసా? దీని వెనుక ఉన్న కారణాలపై శాస్త్రవేత్తల మధ్య చాలాకాలంగా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. భూమి అయస్కాంత క్షేత్రాన్ని గ్రహించే శక్తి (మాగ్నెటోరిసెప్షన్) ఈ పశువులకు ఉండటమే ఇందుకు కారణమని కొందరు వాదిస్తుండగా, మరికొందరు దీన్ని తోసిపుచ్చుతున్నారు.

# కుకునూర్ టూ సత్తుపల్లి అక్రమ ఇసుక రవాణా..






**అశ్వారావుపేట మండలంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా ప్రజాప్రతినిధి పేరు చెప్పుకొని బహిరంగంగా దందా చేస్తున్నారంటూ ఆరోపణలు**

**అసలు ఎవరి అనుమతి..? ఎంత మేరకు అనుమతి..?**

**"మాకు పెద్దల అండ ఉంది" అంటూ కొందరు బహిరంగంగానే బెదిరింపులు**

**అశ్వారావుపేట ప్రతినిధి మే 26 సూర్య సూర్య :-** అశ్వారావుపేట మండలంలో అక్రమ ఇసుక మాఫియా రోజు రోజుకు రెచ్చిపోతుందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మండల పరిధిలో పలు ప్రాంతాల్లో జేసీబీలు, ట్రాక్టర్లతో భారీ స్థాయిలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక తరలింపులు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుకునూర్ ప్రాంతం నుంచి లారీల్లో అక్రమంగా ఇసుకను తెలంగాణ వైపు తరలిస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రతి రోజు భారీ సంఖ్యలో లారీలు తిరుగుతున్నా ఎటువంటి తనిఖీలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చెక్ పోస్టులు ఉన్నా అక్రమ రవాణా ఎలా కొనసాగుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు."పర్మిషన్ ఉంది" అంటూ కొందరు ఇసుక వ్యాపారులు బహిరంగంగానే దందా కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు ఎవరి అనుమతి..? ఎంత మేరకు అనుమతి..? అనే విషయాలపై స్పష్టత లేకపోయినా భారీ స్థాయిలో ఇసుక తరలిపోతుందని చెబుతున్నారు. మరికొందరు ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకొని అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. "మాకు పెద్దల అండ ఉంది" అంటూ కొందరు బహిరంగంగానే బెదిరింపులకు దిగుతున్నారనే సమాచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దీంతో సామాన్య ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేయడానికి కూడా భయపడుతున్నారని తెలుస్తోంది. అశ్వారావుపేట మండల పరిధిలోని వాగులు, చెరువులు, నది పరివాహక ప్రాంతాల్లో లోతైన గుంతలు తవ్వడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తున్నారు. భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో జేసీబీలు, ట్రాక్టర్లు, లారీలు తిరుగుతున్నా మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం నష్టం జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ, మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే ప్రత్యేక దృష్టి సారించి అక్రమ ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలు, ట్రాక్టర్లు, జేసీబీలను సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అశ్వారావుపేట మండలంలో కొనసాగుతున్న ఈ అక్రమ ఇసుక దందాపై అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా..? లేక ప్రజల ఆరోపణలను నిర్లక్ష్యం చేస్తారా..? అన్నది ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

## నాలాల అభివృద్ధితో ముంపు తీవ్రత తగ్గింపు :

### ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 26 సూర్య న్యూస్ :-** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్, రామిరెడ్డి నగర్ లలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ పర్యటించి రామ్ రెడ్డి నగర్ నాలా బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్టార్మ్ వాటర్ సమస్య, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనుల సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల లో కోట్లాది రూపాయల నిధులతో కాలనీల గుండా వెళుతున్న మురుగు కాలువకు దాదాపు అన్ని ప్రాంతాలలో ఇప్పటికే రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టామని, అదేవిధంగా వర్షాకాలంలో కాలనీలలోని ఇళ్లలోకి నీరు చేరకుండా బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టామని అన్నారు. రామ్ రెడ్డి నగర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని అతి త్వరలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి తరగతిన పూర్తి చేస్తామని, తద్వారా ఇళ్లలోకి వరద నీరు చేరకుండా ఉంటుందన్నారు. బ్రిడ్జి నాలా పనులతో పాటు సూర్య నగర్ లో అంతర్గత సిసి రోడ్లు స్టాం వాటర్ పనులను త్వరగతిన చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు స్థానిక హనుమాన్ దేవాలయం, శ్రీ శక్తిగణపతి దేవాలయంలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రవి, ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఏఈ అభిలాష్, రామ్ రెడ్డి నగర్ అధ్యక్షులు యాదవ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హీరాలాల్ బాటి, చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేష్ కుమార్, రాజన్న, సూర్య నగర్ కాలనీ అధ్యక్షులు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వి.సురేష్, ఉపాధ్యక్షులు రమణయ్య, కుత్బుల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఉన్నతే ప్రభుత్వ లక్ష్యం





**మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**

**మహిళా బాధితులకు భరోసా సఖీ కేంద్రాలు**

**హైదరాబాద్ జిల్లా బ్యూరో మే 26 సూర్య న్యూస్ :-** మహిళా ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం బంజారా హిల్స్ లోని మిథిలానగర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సఖి కేంద్రం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ను రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మి, ఎస్ సి పి సి ఆర్ చైర్ పర్సన్ సీతా దయాకర్, మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభా రాణి, ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజ, కమిషన్ సభ్యులు అలాగే ఉన్నతాధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతిస్తుందని ఆమె వెల్లడించారు. రూ.90 లక్షలతో చేపట్టిన సఖి భవనం, అలాగే రూ.6 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాల్లో సందర్శించి వసతులను ఈ సందర్భంగా పరిశీలించారు. ప్రభుత్వం కేవలం భవనాలను ప్రారంభించడం కాదు తెలంగాణ మహిళల ఆశలు ,భద్రత అలాగే సాధికారతకు ప్రత్యేకమైన సంస్థలను ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళలు సహాయం కోసం కార్యాలనుంచి కార్యాలకు తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించాలని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 36 సోకి కేంద్రాలు పనిచేస్తున్నాయని వీటి ద్వారా ఇప్పటివరకు 12,385 మంది మహిళలకు వివిధ రకాల సహాయ సేవలు అందించడం జరిగిందని తెలిపారు. వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ద్వారా ఆధునిక మహిళ మారుతున్న ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని, మహిళలు విద్య ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం వివిధ పట్టణాలు జిల్లాలకు వెళుతూ ఉండటం వారి అభివృద్ధికి సురక్షితమైన వసతి ఎంతో అవసరమని ఇలాంటి హాస్టల్స్ వారికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. మహిళల అభివృద్ధి, సాధికారత లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆదేశానుసారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజున 8 వేలకుపైగా మహిళా భవనాలకు సి.ఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాఖా మంత్రులు, చైర్మన్లు, లక్షలాది మంది మహిళల సమక్షంలో భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 45 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ మంజూరు చేయబడగా, వాటిలో భాగంగా బంజారాహిల్స్‌లో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను ప్రారంభించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుండి ఉపాధి కోసం పట్టణాలకు వచ్చే మహిళలకు తక్కువ ఖర్చుతో సురక్షిత వసతి కల్పించాలనే ఉద్దేశంతో ప్రధాన ప్రాంతాల్లో ఈ హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఉద్యోగం లేదా ఇతర పనుల కోసం నగరాలకు వచ్చే మహిళలు అధిక అద్దె భారంతో ఇబ్బందులు పడుతుండడంతో ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఈ వసతి సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు.

**పిల్లలతో వచ్చే మహిళలకు..** ఇక్కడ ఆశ్రయం కల్పించబడుతుందని అలాగే క్రెచ్ సెంటర్లు, పిల్లల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళలు ఇక్కడే ఉంటూ, భోజనం చేసుకునేలా అన్ని సౌకర్యాలు చేపట్టామని అన్నారు. పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేక గదులు, కేర్ సెంటర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 45 వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ వివిధ దశల్లో ఉన్నాయని, అదేవిధంగా సఖి సెంటర్‌కు వచ్చే బాధిత మహిళలకు కౌన్సిలింగ్, ఐదు రోజుల వరకు ఆశ్రయం, భద్రత, విశ్వాసం కల్పించే విధంగా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా వారోత్సవాలకు ఎంతో ప్రాధాన్యతీస్తుందని అన్నారు. 27న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గమైన మధిరలో మహిళలకు సంబంధించిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టును ప్రారంభించడం జరుగుతుందని వివరించారు.

**మే 30న మహిళా ప్రగతి తెలంగాణ ఉన్నతి..**

రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో ర్యాలీలు, కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ద్వారా 60 లక్షల మహిళల్లో 12 లక్షల నిరక్షరాస్య మహిళలను గుర్తించి, మొదటి దశలో 6 లక్షల మహిళలకు అక్షరాస్యత బోధించి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఉత్తీర్ణులైన వారికి పదో తరగతి పరీక్షలు రాయించే అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని, 20 ఏళ్ల నుండి 65 ఏళ్ల వయస్సు వరకు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, మహిళలకు అండగా నిలుస్తూ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహిళా సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు, వడ్డీలేని రుణాల మంజూరులో సహకరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతను కలెక్టర్ జితేందర్ రెడ్డి, సంయుక్త సంచాలకులు మోతీ, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు, తాసిల్దార్ అనిత రెడ్డి, సిడిపివోలు, డీసీపీవో, సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**మానకొండూరు మే 26 సూర్య న్యూస్ :-** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమింపబడిన నేపథ్యంలో మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు సన్నాహక సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలకు సంబంధించి స్థానిక నాయకులకు పలు సలహాలు సూచనలు తెలియజేయడంతో పాటు గ్రామ కమిటీలు మరియు మండల కమిటీలు బలోపేతం చేయాలని అదేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టబోయే సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓట్ల తొలగింపు జరగకుండా చూడాలని నకిలీ ఓట్లను తొలగించే విధంగా బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని, అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలను ప్రజాక్షేత్రంలోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రపంచానికే అన్నదాతలు ఈ దేశాలు... భారత్ స్థానం ఎంతంటే...!

ప్రపంచ దేశాలకు ఆహారాన్ని అందిస్తున్న వ్యవసాయ ఎగుమతిదారుల జాబితాలో అమెరికా, బ్రెజిల్, చైనా అగ్రస్థానంలో నిలిచాయి. 2024 సంవత్సరానికి చెందిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) గణాంకాల ఆధారంగా రూపొందించిన ఈ ర్యాంకింగులలో భారత్ టాప్ 10లో చోటు దక్కించుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఆహార సరఫరా గొలుసు కొద్ది దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. వివరాల్లోకి వెళ్తే, 2024లో 181.3 బిలియన్ డాలర్ల ఎగుమతులతో అమెరికా మొదటి స్థానంలో నిలవగా, 144.4 బిలియన్ డాలర్లతో బ్రెజిల్ రెండో స్థానం, 74.8 బిలియన్ డాలర్లతో చైనా మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

# ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంగీత బదిలీ



**హైదరాబాద్ మే 26 సూర్య న్యూస్ :-** ఇండియన్ బ్యాంక్ బర్కత్ పుర బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గా దాదాపు రెండున్నర సంవత్సరాలుగా పనిచేసి బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన జె.సంగీత న్యూ నల్లకుంట బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బర్కత్ పుర బ్రాంచ్ లో నూతనంగా చీఫ్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.అశోక్ కుమార్ కు స్వాగతం ఫలికారు. జె.సంగీతకు బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది, బ్యాంక్ వినియోగదారులు ఘనంగా విడ్కోలు పలికారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్, బ్యాంక్ సీనియర్ కస్టమర్ ఎన్. శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో జె.సంగీతకు పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. బ్యాంక్ అభివృద్ధి కోసం అమె అందించిన సేవలను పలువురు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎ.సందీప్, పి.చైతన్య, పి.అభిలాష్, బి.స్వాతి, టి.రెడ్డప్ప రెడ్డి, ఎన్. కోటేశ్వర్ రెడ్డి, ఎన్.శరత్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలో రమ్ వాసన, రాస్ప్‌బెర్రీ రుచి...
## వింత మేఘంపై శాస్త్రవేత్తల ఆసక్తి!

అంతరిక్షంలో మన పాలపుంత కేంద్రం రాస్ప్‌బెర్రీ పండ్ల సువాసన, రమ్ రుచిని కలిగి ఉందంటే ఆశ్చర్యపోక తప్పదు. ఇది అక్షరాలా నిజమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గెలాక్సీ మధ్యలో, భూమికి సుమారు 26,000 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న "సగిటారియస్ బీ2" (ఝఘ్రత్ఝుతీఅబం దీ2) అనే ఓ భారీ అణు మేఘంలో ఈ అద్భుతాన్ని కనుగొన్నారు. నక్షత్రాలు ఉద్భవించే ఈ ప్రాంతం సుమారు 150 కాంతి సంవత్సరాల విస్తీర్ణంలో ఉంది. 2009లో స్పెయిన్‌లోని ఐఆర్ఏఎం 30ఎం రేడియో టెలిస్కోప్ ద్వారా పరిశోధనలు జరిపిన ఖగోళ శాస్త్రవేత్తలు, ఈ మేఘంలో ఇథైల్ ఫార్మేట్ అనే రసాయన సమ్మేళనాన్ని గుర్తించారు. భూమిపై రాస్ప్‌బెర్రీ పండ్లకు ప్రత్యేకమైన రుచిని, రమ్‌కు సువాసనను అందించేది ఇదే రసాయనం. ఈ మేఘంలో ఇథైల్ ఫార్మేట్‌తో పాటు ఇథనాల్ (మనం తాగే ఆల్కహాల్), మిథనాల్ వంటి ఇతర కర్బన అణువులు కూడా పుష్కలంగా ఉన్నాయి. అయితే, ఈ సువాసనల వెనుక ఓ హెచ్చరిక కూడా ఉంది. ఈ మేఘం కేవలం పండ్ల వాసనలకే పరిమితం కాలేదు, ఇది అత్యంత ప్రాణాంతకమైనది కూడా. ఇందులో హైడ్రోజన్ సైనైడ్, కార్బన్ మోనాక్సైడ్ వంటి తీవ్రమైన విష వాయువులు కూడా ఉన్నాయి. అంతేకాక, ఇది అత్యంత శీతలంగా, శూన్య ప్రదేశంలో ఉండటంతో దీని వాసన చూడటం గానీ, రుచి చూడటం గానీ అసాధ్యం. ఈ ఆవిష్కరణ శాస్త్రీయంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. భూమిపై కాకుండా సుదూర అంతరిక్షంలో కూడా జీవం పుట్టుకకు అవసరమైన సంక్లిష్ట కర్బన అణువులు ఏర్పడతాయని ఇది నిరూపించింది. ప్రస్తుతం జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ (జేడబ్ల్యూఎస్ టీ) వంటి ఆధునిక పరికరాలతో ఈ ప్రాంతంపై మరిన్ని పరిశోధనలు కొనసాగుతున్నాయి.



# చైన్ స్నాచింగ్ ఘటనపై డీసీపీ కోటిరెడ్డి సమావేశం



**కొంపల్లి మే 26 సూర్య న్యూస్ :-** పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి జయభేరి కాలనీ సమీపంలో నిన్న సాయంత్రం ఓ ఆయిల్ షాపు యజమానురాలు మల్లీశ్వరి పై తీవ్రంగా దాడి చేసి, మెడలో నుండి 3 తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు. .ఈ సందర్భంగా పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో కుత్బుల్లాపూర్ డీసీపీ కోటి రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికులు వెంటనే నిందితుడు తూర్పు గోదావరి కి చెందిన మల్లాది నరసింహ( 22) ను పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు దుండగుడు దొంగిలించిన బంగారు గొలుసును స్వాధీనం పరుచుకుని, రిమాండ్ కు తరలించారు అని అన్నారు. మరో ఘటన లో ఈ మధ్య కాలంలో దూలపల్లి టీ జంక్షన్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుండి 4 తులాల గొలుసు (చైన్ స్నాచింగ్) కు పాల్పడిన మహారాష్ట్ర, ఇరానీ గ్యాంగ్ కి చెందిన హసన్ అలీ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతన్ని సైతం రిమాండ్ కు తరలనించామని డీసీపీ తెలిపారు. సీసీ కెమెరాల వాడకం వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా అరికట్టవచ్చని, ఒకవేళ జరిగిన నిందుతులను పట్టుకునేందుకు సులభం అవుతుందని చెప్పారు.

# పాలకుల నిర్దేశాలే న్యాయ నిర్ణయాలా?

'న్యాయవ్యవస్థ విశ్వసనీయత కోల్పోతే ఇక మిగిలేదేమీ ఉండదు. స్వతంత్ర న్యాయవ్యవస్థ రాజ్యాంగ జీవ లక్షణం. అది లేకపోతే.. న్యాయమూర్తులు ఉంటారు, కోర్టులు ఉంటాయి, తీర్పులు ఉంటాయి. అయితే వాటి హృదయమూ, ఆత్మ కనుమరుగైపోతాయి' అని జస్టిస్ ఉజ్జల్ భుయాన్ (సుప్రీంకోర్టు న్యాయమూర్తి) అన్నారు. ఇటీవల పుణేలో వెలువరించిన ఒక స్మారకోపన్యాసంలో కేంద్ర ప్రభుత్వ అభీష్టం మేరకే ఒక హైకోర్టు న్యాయమూర్తిని బదిలీ చేస్తున్నామని కొలీజియం స్వయంగా తన మినిట్స్‌లో రికార్డు చేసిందని కూడా ఆయన వెల్లడించారు. రాజ్యాంగానికి నిబద్ధమై స్వతంత్రంగా వ్యవహరించాల్సిన న్యాయవ్యవస్థ ప్రభుత్వ ఒత్తిడికి లోనవుతూ పనిచేస్తోందని అనడానికి అది ఒక స్పష్టమైన నిదర్శనం. 'న్యాయవ్యవస్థ పార్టీ రాజకీయాలకు దూరంగా, దృఢ చిత్తంతో వ్యవహరించాలి. ప్రభుత్వంలో మార్పులకూ, న్యాయవ్యవస్థకూ ఏ మాత్రం సంబంధం ఉండకూడదు. అది అందరి పట్లా సదుద్దేశం, సానుభూతితో వ్యవహరించాలి కాని ఎవరి పక్షానా కొమ్ముకాయకూడదు' అని సుప్రీంకోర్టు ప్రారంభ సమావేశంలో తొలి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హరిలాల్ జె కానియా ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయాయి. అది ఎలా అమలువుతుందని సమీక్షించుకుంటే సర్వోన్నత న్యాయస్థానంలో ప్రమాణాలు సమున్నతమయ్యాయా లేక దిగజారిపోయాయా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. నిజానికి మన రిపబ్లిక్ చరిత్రలో మొదటి పాతికేళ్లవరకు న్యాయవ్యవస్థ తన ఉనికిని కాపాడుకునేందుకు, ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పరిధిని నిర్ణయించడంలో తన వంతు బాధ్యతను నిష్పాక్షికంగా నిర్వర్తించింది. ముఖ్యంగా అధికరణలు 14, 15, 19, 31లను సుప్రీంకోర్టు నిర్వచించింది. ప్రాథమిక హక్కులను మార్చేందుకు ఏ మాత్రం వీలు లేదని 1967లో గోలక్‌నాథ్ కేసులో స్పష్టం చేస్తే, రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంట్‌కు లేదని 1973లో కేశవానంద భారతి కేసులో మరింత తేటతెల్లం చేసింది. 1971లో అఖండమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ న్యాయవ్యవస్థతో చెలగాటమాడారు. ఆమె చర్యలకు వత్తాసు పలికిన న్యాయవ్యవస్థ పతనానికి పరాకాష్ఠ ఏడీఎం జబల్పూర్ కేసు. వేలాది రాజకీయ ప్రత్యర్థులను, జర్నలిస్టులను అరెస్టు చేసినప్పుడు ప్రజలు తమ ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చా అని అడిగితే సుప్రీంకోర్టు అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం అత్యంత దుర్మార్గమైన తీర్పు వెలువరించింది. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు ఆర్టికల్ 21 క్రింద జీవించే హక్కే లేదని ఆ ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏఎన్ రే, జస్టిస్ పి.భగవతి, జస్టిస్ ఎంహెచ్ బేగ్, జస్టిస్ వై.వి.చంద్రచూడ్ (రెండేళ్ల క్రితం సీజేఐగా రిటైరైన డివై చంద్రచూడ్ తండ్రి) ఏకగ్రీవంగా తీర్పునిచ్చారు. 'ఎమర్జెన్సీ పేరిట కాల్చి చంపినా అడగకూడదంటారా?' అని ఈ కేసులో నిరసన తీర్పు చెప్పిన ఏకైక న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా ప్రశ్నించినప్పుడు 'మిలార్డ్, చట్టం అదే చెబుతున్నది' అని నాటి అటార్నీ జనరల్ జవాబిచ్చారట! న్యాయవ్యవస్థ చరిత్రలో చీకటి రోజులు అనదగిన ఎమర్జెన్సీ తర్వాత సుప్రీంకోర్టు ఎన్నో ఆత్మవిమర్శలు చేసుకుంది. ఎన్నో దిద్దుబాటు చర్యలను తీసుకుంది. ఎమర్జెన్సీ వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లిస్తూ రాజ్యాంగమే సుప్రీం అని ప్రకటించింది. అనేక ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలకు అవకాశం కల్పించింది. జైలులో విచారణ లేకుండా కునారిల్లుతున్న వేలాది ఖైదీలను విడుదల చేసింది. కట్టుబానిసలను విముక్తి చేసింది. న్యాయవ్యవస్థలో నియమాకాలకు కొలీజియం పద్ధతిని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ప్రజల హక్కులను, పర్యావరణాన్ని, పనిచేసే మహిళల ప్రయోజనాలను పరిరక్షించింది. రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా గద్దె దించడాన్ని అడ్డుకున్నది. చట్టసభల్లోనే ప్రభుత్వాలు మెజారిటీని నిరూపించుకోవాలని నిర్దేశించింది. వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీల ప్రయోజనాలకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులెన్నో. ఒక దశలో న్యాయవ్యవస్థ క్రియాశీలత అబ్బురపరిచేలా కనపడింది. ఇవాళ ఎమర్జెన్సీ రోజులు లేకపోవచ్చు. కాని న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతోందా అన్న అనుమానాలు వస్తున్నాయి. జస్టిస్ ఉజ్వల్ భుయాన్ లాంటి న్యాయమూర్తులే న్యాయవ్యవస్థ స్వతంత్రతలో ఎవరూ చొరబడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉన్నదని, న్యాయమూర్తుల రాజకీయ, సైద్ధాంతిక అభిప్రాయాలు బెంచ్‌లో నిర్ణయాలను ప్రభావితం చేయకూడదని అన్నారంటే తరిచి చూసుకోవాల్సిన అవసరం ఉన్నది. న్యాయమూర్తులు బయటి నుంచి వచ్చే ఒత్తిళ్లకు ప్రభావితం కాకూడదని, తమకొచ్చే ఆదాయంతో తృప్తిగా జీవించలేని న్యాయమూర్తులను వ్యవస్థనుంచే తొలగించాలని మరో ప్రస్తుత సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న అన్నారు. ఒక కళంకిత న్యాయమూర్తి వ్యవస్థకే మచ్చలాంటి వాడని ఆమె వ్యాఖ్యానించారు. 'నిష్పాక్షికత న్యాయవ్యవస్థ ఆత్మ, స్వతంత్రత న్యాయవ్యవస్థ నరాల్లో ప్రవహించే రక్తం' అని ఒడిషా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మురళీధరన్ అన్నారు. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు రాజధానిలో జరిగిన అల్లర్లపై పోలీసులను నిశితంగా ప్రశ్నించారు. దీంతో రాత్రికి రాత్రే ఆయనను మరో హైకోర్టుకు బదిలీ చేశారు. అసలు న్యాయమూర్తులే న్యాయవ్యవస్థ గురించి వ్యాఖ్యానించాల్సిన అవసరం ఎందుకు వస్తోంది? సామాన్య ప్రజలకు న్యాయం చేయాల్సిన, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన సర్వోన్నత న్యాయస్థానం సంపన్నవర్గాలకు, ప్రభుత్వ ప్రయోజనాలకు, రాజకీయ నాయకులకు మాత్రమే అధికంగా ప్రతిస్పందిస్తోందని, పలుకుబడిగల వారికే వేగంగా తీర్పులు వస్తున్నాయని ఎందుకు విమర్శలు చెలరేగుతున్నాయి? ఒక కేసు ఫలానా బెంచి వద్దకు వెళితే ఫలానా నిర్ణయం వస్తుందని చెప్పగలిగే పరిస్థితి ఎందుకు వస్తోంది? ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా న్యాయవ్యవస్థపై రాజకీయ ప్రభావం, దళారీల పాత్రపై అత్యధికంగా చర్చ జరుగుతోంది. దేశం ఒక నియంతృత్వ రాజ్యంగా మారిపోతోందని, రాజకీయంగా సున్నితమైన కేసుల్లో న్యాయం కొరవడిందని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దుశ్యంత్ దవే మాటలు కొట్టివేయవలసినవి కాదు. రాజకీయంగా సున్నితమైన కేసులను కొన్ని బెంచ్‌లకు కేటాయించడం, రిటైర్ అయిన తర్వాత లభించే పదవుల కోసం న్యాయమూర్తులు అర్రులు చాచడం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఎన్నికల కమిషన్ లాంటి వ్యవస్థలు బలహీనపడిపోయినా సుప్రీం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. కొలీజియంలో చర్చించే న్యాయమూర్తుల నియామకాలు, వారి బదిలీలు గతంలో ఎన్నడు లేనంతగా ప్రశ్నార్థకమవుతున్నాయి. న్యాయమూర్తులు ఉన్నత ప్రమాణాలు పాటించాలని, తమ ప్రవర్తన, తాము చేసే ప్రతి చర్య ప్రజల విశ్వాసం చూరగొనేలా ఉండాలని సుప్రీంకోర్టు 1997లో న్యాయవ్యవస్థలో విలువల గురించి ప్రకటించింది. అయితే ఇటీవలి కాలంలో ప్రధాన న్యాయమూర్తి, పలువురు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది ప్రైవేట్ విమానాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పలు నగరాలకు పర్యటించడాన్ని 'కాంపైన్ ఫర్ జ్యుడిషియల్ అకౌంటబిలిటీ, రిఫార్మ్స్' అనే సంస్థ తీవ్రంగా విమర్శించింది. ఇది న్యాయవ్యవస్థ నైతిక ప్రమాణాలను ప్రశ్నార్థకం చేస్తోందని విమర్శించింది. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి నివాసంలో భారీ ఎత్తున నోట్ల కట్టలు దొరకడం, దానిపై ఎలాంటి చర్యలు లేకపోవడం ఇలాంటి విమర్శలకు మరింత తావిస్తోంది. సమాజం, ముఖ్యంగా యువత ఈ పరిణామాలను గమనిస్తూనే ఉన్నది. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తమను బొద్దింకలతో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలకు యువత అందుకే తీవ్రంగా ప్రతిస్పందించింది. ఎలాంటి పనీపాటలేని, ఉద్యోగం రాని యువత బొద్దింకల్లా తయారైందని, వారిలో కొందరు మీడియాలోను, మరికొందరు సోషల్ మీడియాలోనూ, ఆర్టీఐ కార్యకర్తలు, ఇతర కార్యకర్తలుగా తయారయ్యారని, వారు ప్రతి ఒక్కరిపై దాడి చేస్తున్నారని ఆయన ఒక కేసు విచారణ సందర్భంగా విమర్శించారు. తనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఒక న్యాయవాది దాఖలు చేసిన పిటీషన్‌ను విచారించే సందర్భంగా తాను ఈ వ్యాఖ్యలు చేశానని, యువతను విమర్శించలేదని సూర్యకాంత్ వివరణ ఇచ్చినప్పటికీ ఆయన ఏమన్నారో అప్పటికే వైరల్ కావడంతో ప్రజలు ఆ వివరణను పట్టించుకునే స్థితి దాటిపోయింది. జస్టిస్ సూర్యకాంత్ ఆ వ్యాఖ్యలు చేసిన తర్వాత 'కాక్రోచ్ జనతా పార్టీ' పేరిట ఒక యువకుడు సోషల్ మీడియాలో అకౌంట్ ఏర్పర్చుకున్నారు. కోట్లాది యువజనులు దానికి స్పందించారు, ఇంకా స్పందిస్తున్నారు. నిరుద్యోగం, పెట్రోల్ ధరల పెంపు, అవినీతి, కుంభకోణాలకు వ్యతిరేకంగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం మొదలు పెట్టారు. 'అవును మేము బొద్దింకలమే' అని యువతీ యువకులు విపరీతంగా స్పందిస్తున్నారు. అసలు వ్యాఖ్యలు చేసింది జస్టిస్ సూర్యకాంత్ అయితే ప్రజలు ప్రభుత్వంపై ఎందుకు విమర్శలు గుప్పిస్తున్నారు? అంటే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వమూ, న్యాయవ్యవస్థ వేరు వేరు కాదని వారు భావిస్తున్నారా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వానికీ, న్యాయవ్యవస్థకూ మధ్య సరిహద్దులు చెరిగిపోతే మన ప్రజాస్వామ్య వ్యవస్థకు అంతకు మించి వాటిల్లే ప్రమాదం మరేముంటుంది? ఈ పరిస్థితి నుంచి న్యాయవ్యవస్థే తనను తాను కాపాడుకోవాల్సి ఉన్నది. లేకపోతే బొద్దింకలే న్యాయనిర్ణేతలయ్యే ఆవశ్యకత ఏర్పడుతుంది.

# బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 26 సూర్య న్యూస్ :-** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎస్‌సిపీసీఆర్ కమిషన్ సభ్యులు చందన పాల్గొని, మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని తెలిపారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాల నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సరదా బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు తెలిపారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిజ్ఞలో, "నేను బాల్య వివాహాలను ప్రోత్సహించను. నా పరిసరాల్లో బాల్య వివాహాలు జరుగకుండా కృషి చేస్తాను అని, బాలల హక్కులను కాపాడుతూ, బాల్య వివాహ రహిత తెలంగాణ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తాను" అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు రామ్మోహన్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాగేష్‌రావు, ఆల్వాల్ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, జిల్లా బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమలదేవి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇంతియాజ్, రహీమ్, మండల డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సఖి బృందం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి
## ప్రభుత్వ సలహదారు వీహెచ్ తో బీసీ నేతల చర్చలు

**హైదరాబాద్ మే 26 సూర్య న్యూస్ :-** ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును కాపాడాలని, బీసీ వర్గాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ (బీసీ సంక్షేమం, అభివృద్ధి) సలహదారులు వి.హనుమంతరావుతో గుజ్జ సత్యంతో కూడిన ప్రతినిధి బృందం బీసీ విద్యార్థుల సమస్యలపై చర్చించారు. అనంతరం గుజ్జ సత్యం మాట్లాడుతూ బీసీ వర్గాల ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 7ను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. బీసీ విద్యార్థులకు హాస్టల్ వసతులు, విద్యా సహాయ పథకాలను బలోపేతం చేయాలని కోరారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను మరింత విస్తృతపరచాలని అన్నారు. విద్యా హక్కు, సామాజిక న్యాయ పరిరక్షణను అందించాలని అన్నారు. బీసీల సమస్యలపై త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కతో కలిసి చర్చించి పరిష్కారమయ్యేవిధంగా చూస్తానని వి.హనుమంతరావు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. బీసీ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని వీహెచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టా జయంతి గౌడ్, శంకరయ్య, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంబీయే ఖర్చు రూ.18 లక్షలు, జీతం రూ.28 వేలు... యువకుడి కష్టాలు వైరల్!

మా అబ్బాయి భవిష్యత్తు కోసం ఆస్తులమ్మి, అప్పులు చేసి రూ. 18 లక్షలతో ఎంబీఏ చదివించాం. కానీ ఇప్పుడు వాడికి వచ్చే జీతం నెలకు కేవలం రూ. 28 వేలు మాత్రమే."... ఇదీ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్న ఓ తండ్రి ఆవేదన. ఈ ఒక్క పోస్ట్, దేశంలో ఉన్నత విద్యకు అవుతున్న ఖర్చుకు, ఉద్యోగాల్లో లభించే రాబడికి మధ్య ఉన్న భారీ వ్యత్యాసంపై మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. పంక్స్ అరోరా అనే ఎక్స్ (ట్విట్టర్) యూజర్ షేర్ చేసిన ఈ కథనం ప్రకారం, ఓ మధ్యతరగతి కుటుంబం తమ కొడుకును ఎంతో కష్టపడి ప్రైవేట్ కాలేజీలో ఎంబీఏ చదివించింది. చదువు పూర్తయ్యాక మరో నగరంలో ఉద్యోగంలో చేరిన ఆ యువకుడికి అద్దె, ఇతర ఖర్చులు పోను చేతిలో ఏమీ మిగలని దుస్థితి. ఇదే సమయంలో, విద్యార్థుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేసిన ఆ కాలేజీ యజమాని మాత్రం ఫార్చ్యూనర్ కారు నుంచి బీఎండబ్ల్యూ కారుకు మారారని ఆ పోస్ట్ లో పేర్కొనడం గమనార్హం. ఈ పోస్ట్ కు నెటిజన్ల నుంచి ఊహించని స్పందన వస్తోంది. ఎంతోమంది తమకు ఎదురైన ఇలాంటి అనుభవాలను పంచుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ. 15 లక్షలు ఖర్చు చేస్తే రూ. 22 వేల జీతం ఉద్యోగం వచ్చిందని ఒకరు, తమ రిటైర్మెంట్ డబ్బులన్నీ పిల్లల చదువులకే పెట్టామని మరికొందరు వాపోయారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ప్లేస్మెంట్స్ పేరుతో ఇచ్చే తప్పుడు ప్రకటనలు, అధిక ఫీజులు, నాణ్యతలేని విద్యపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD - 500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD -500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO: 8985586689, EMAIL: suryavelugutelanganadesk@gmail.com, Web SITE: www.suryavelugu.com